

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 100 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 08, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# మనుషుల స్వార్థం ముదిరిపోతుంది !



స్వార్థపరులతో సహవాసం పెనుముప్పు

100 సహాయాలు చేసి ఒక్క సహాయం చేయకపోతే శత్రువుల్లాచూస్తున్నారు

ఆవకాశవాదం ఆరితేరుతుంది

అవసరం ఉన్నంతవరకే కలిసిమెలిసినట్టుగా నటిస్తున్నారు

అన్నం పెడుతున్న వ్యవస్థలను ఆగంచేస్తున్నారు

పదవుల "కోసం" పిచ్చికుక్కల్లా తయారవుతున్నారు

ఆడవాళ్ళ జీవితాలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు ఆడుతున్నారు

వ్యవస్థల పట్ల మోసం చేసే వెదవలే మహాఘోరంగా నటిస్తున్నారు

వ్యవస్థలను బజారునకీడ్చడంలో కీచకుల్లా ప్రవర్తిస్తున్నారు

అవసరం ఉన్నంత సేపు కాళ్ళు మొక్కడం అవసరం తీరాక జాడిచ్చి తన్నడం మోసగాళ్లకు కొత్తేంకాదు

అధికారులంతా అక్కరకురాన్ని వెధవల్ని వెంటేసుకుంటున్నారు

మహిళా దినోత్సవ సాక్షిగా మహిళలను వేధిస్తున్న మూర్ఖులు లెక్కలేనంత మంది ఉన్నారు : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై బీమ్ డెస్క్)

వ్యవస్థల పట్ల మంచి స్వభావం లేనోళ్లు మూర?ంగా ప్రవర్తిస్తున్నారని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. మూడు లక్షల వరకు జీతాలు తీసుకునే పెద్ద మనుషులు 30 వేల లంచం కొరకు కంచాలు పట్టుకొని తిరుగుతున్నారన్నారు. వ్యవస్థలలో పదవులు రాకపోతే పిచ్చికుక్కల్లా తయారై అన్నం పెడుతున్న వ్యవస్థలను ఆగంపట్టించడమే కాకుండా వ్యక్తిగత స్వలాభం కోసం ప్రభుత్వ వ్యవస్థను అన్నిటిని బజారున కీడుస్తున్నారన్నారు. ప్రభుత్వ వ్యవస్థలలో ఎక్కువ కాలం అధికార పదవులలో కొనసాగి వ్యవస్థల పట్ల ఆరితేరినపట్టు సంపాదించుకొని ఉన్నతమైన పదవులను ఆశించి బంగపడినందున అట్టి వ్యవస్థలను పూర్తిగా పతనం చేయాలనే కుట్రలను కొనసాగించడంలో మహిళలను అడ్డం పెట్టుకొని అడ్డగోలు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో అడ్డమైన రాజకీయాలన్నీ కొనసాగిస్తూ మేము లేకపోతే వ్యవస్థలు నడవవనే నడి మంత్రపు రుబాబును కొనసాగిస్తున్నారన్నారు. వ్యవస్థల పట్ల గౌరవ మర్యాదలు ఉనోళ్ల వ్యక్తిగతంగా ఎంత నష్టపోయిన వ్యవస్థలను కాపాడడంలో కంటికి నిద్ర లేకుండా ప్రయాసపడుతూ పోరాడుతూనే ఉన్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఏ ప్రభుత్వ వ్యవస్థలో చూసిన కుట్రదారులంతా ఒకటైపోయి నిజాయితీపరుల మీద ఆధిపత్యపు పోరును కొనసాగించే క్రమంలో ప్రభుత్వ వ్యవస్థలను అడ్డం పెట్టుకొని సంపాదించుకొన్న అక్రమ సంపాదనను కాపాడుకోవడం కోసం తెగ తాపత్రయపడుతూ దొడ్డిదారి పదవులను..... నిలుపుకోవడం కోసం ఆడవాళ్లను

- మిగతా 3లో..

# దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు

దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే

ఎక్కడా అధికారంలో లేకపోవడంతో

కక్షతీర్చుకునే ప్రయత్నం

ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



3

# 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

హైదరాబాద్,మార్చి7(జై భీమ్ న్యూస్):




గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్-2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు. గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ÷నైల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్-1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.

# అధునాతన ఆల్మినీ హాల్..

ఛాలెంజ్‌గా తీసుకొని చక్కగా నిర్మించారు.

సొంత ఖర్చులతో నిర్మించుకున్న హాల్ ఆదర్శంగా నిలుస్తుంది.

సహకరించిన దాతలకు ధన్యవాదాలు

ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు.

రాజనీతి శాస్త్ర విభాగ హెడ్ డాక్టర్ సంకినేని వెంకట్ కృషి ఫలించింది.



హన్మకొండ(జై భీమ్ న్యూస్)

సదుద్దేశంతో నిర్మాణం చేపట్టే ఎంతటి పనినైనా చేసి నిరూపించవచ్చు అనడానికి కాకతీయ విశ్వవిద్యాలయంలోని రాజనీతి శాస్త్ర విభాగ అల్మిని హాల్ నిర్మాణం దాల్చిన విధానం స్పష్టం చేస్తుంది. కష్టపడి సొంత ఖర్చులతో ఆదర్శవంతమైన అల్మిని హాలును అద్భుతంగా నిర్మించుకోవడం పట్ల విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ ఆనందాన్ని వ్యక్తపరిచారు. 26 మార్చి 2024న హెడ్ గా బాధ్యతలు చేపట్టి 28న విభాగంలో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చిన డాక్టర్ సంకినేని వెంకట్ మొట్టమొదట విభాగధ్యాపకులతో సమావేశం నిర్వహించి మొదటి సమావేశంలోనే అల్మిని హాల్ నిర్మాణం కోసం సుదీర్ఘంగా చర్చించి కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులకు లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించి అల్మిని హాల్ నిర్మాణం కొరకు సహకరించాలని కోరినారు. అభివృద్ధి భవన ఇంజనీర్ అధికారులు వేసిన ఎస్టిమేషన్, నిర్మాణం చేపట్టడానికి కావలసిన సమయంతోపాటు ఊహకందని రీతిలో ఎక్కువ వ్యయంతో కూడినదిగా ఉండడంతో తక్షణమే రెండవ సమావేశాన్ని నిర్వహించిన డాక్టర్ వెంకట్ దివి 27 ఆగస్టు 2024 రాజనీతి శాస్త్ర పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి విభాగంలో నిర్మించబోతున్న అల్మిని హాల్ కోసం సహాయార్థంగా దాతలు ముందుకు రావాలని పిలుపునివ్వడంతో అట్టి సమ్మేళన వేదిక సాక్షిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిఘా విభాగపు అడిషనల్ కమిషన్ ఆఫ్ పోలీస్ జితేందర్ రెడ్డి 25 వేల రూపాయలు సాయం చేసి ఆల్మనీ హాల్ నిర్మాణానికి బాటలు వేశారు. విశ్రాంత ఆచార్యులు వీరన్న 50 వేల రూపాయలు సహాయం చేశారు. ఈ విధంగా 77 మంది దాతలు సుమారుగా 6 లక్షల రూపాయలు దానం చేయడంతో స్వీకరించబడిన నిధులను నిజాయితీగా నిర్మాణం కొరకు ఖర్చులు చేస్తూ ప్రతిరోజు జరుగుతున్న నిర్మాణాన్ని అల్మిని గ్రూపులో పెడుతూ తన నిజాయితీని ప్రదర్శించిన డాక్టర్ సంకినేని వెంకట్ కేవలం నాలుగు నెలల్లో ఆల్మనీ హాల్ సుందరీకరణగా చూడ చక్కనిదిగా నిర్మించి విభాగానికి అంకితం చేయడం పట్ల కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం,కాకతీయ విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ఆచార్య తాళ్లపల్లి మనోహర్, దూరవిద్య సంచాలకులు ఆచార్య సురేష్ లాల్, రాజనీతి శాస్త్ర పరిపాలన హెడ్ తోపాటు అధ్యాపక బృందాన్ని ఆల్ మినీ సమూహాన్ని అభినందించారు. ఎలాంటి సహకారం లేకుండా విభాగానికి చెందిన దాతల వ్యక్తిగత సహాయ నిధులతో ఆల్మినీ హాల్ నిర్మించి ఇతర విభాగాలకు ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా డాక్టర్ సంకినేని వెంకట్ మాట్లాడుతూ గతంలో రాజనీతి శాస్త్ర విభాగంలో ఏ కార్యక్రమం తలపెట్టిన ఇతర విభాగాల హాళ్లను అడుక్కోవాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నోసార్లు ఇబ్బందులకు గురి కావడం జరిగిందని తెలిపారు. తను విభాగ హెచ్ఓడిగా బాధ్యతలు చేపట్టాక ఎలాగైనా అల్మినిహాల్ నిర్మించి తీరాలని దృఢ సంకల్పాన్ని మదిలో పెట్టుకుని విభాగ అధ్యాపకులు పరిశోధకులు,దాతలు విశ్రాంత ఆచార్యులు ప్రతి ఒక్కరి సహకారంతో చక్కని హాల్ నిర్మించుకున్నందుకు తన బాధ్యతను విభాగానికి అంకితం చేశానన్నారు. హాల్ నిర్మించడానికి ముఖ్య కారణంగా పీహెచ్డీల వైవాలను నిర్వహించడం కొరకు, సెమినార్స్ నిర్వహించుకోవడం కొరకు, డిజిటలైజ్డ్ నిర్మాణాన్ని ఆయా కార్యక్రమాలలో ఉపయోగించుకొనుట కొరకు ప్రధానంగా విభాగంలో ఏ కార్యక్రమం జరిగిన బయట నుండి వస్తున్న ఎక్సటర్నల్స్ కి చాలా సమస్యలు వస్తుందని వాటన్నిటిని అధిగమిస్తూ ప్రస్తుత నిర్మించుకున్న సొంత విభాగ అల్మిని హాల్లో ఇక నుండి జరగబోయే ప్రతి కార్యక్రమం ఎక్స్టానల్స్ హ్యాపీగా నిర్వహించుకొనుటకు ఇన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విభాగ ఆల్మిని హాల్ నిర్మాణంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ నిర్మాణం కొరకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి అధునాతన అల్మిని హాలును దివి 10 మార్చ్ 2025న ఆదివారం రోజు ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# సంపాదకీయం

## మహిళలకు అగ్రస్థానంతోనే అభివృద్ధి

ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా..భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన డంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీ లిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళ్లు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందానలన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే అత్యాచారం చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగ దొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు. వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో . . బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి. మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది. అలాగే మహిళల పట్ల అకృత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరిశిక్షలకు కూడా వెనకాడరాదు. వరకట్న వేధింపులు వంటివి లేకుండా చూడాలి. పనిప్రదేశాల్లో రోణ కల్పించాలి. ఇవన్నీ కూడా అమలుకు కఠిన చట్టాలే శరణ్యం.

## మహిళా అథ్లెట్లకు ప్రోత్సాం అవసరం

**న్యూఢిల్లీ,మార్చి7(జై భీమ్ న్యూస్):**

భారత్ లాంటి విశాలమైన దేశంలో సవాళ్లు ఉన్నప్పటికీ, గ్రామాల స్థాయిలో క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే మహిళా అథ్లెట్లు మరింత మంది ముందు కొచ్చే అవకాశం ఉంటుంది. మెరుగైన శిక్షణ, పోషకాహారం లాంటి కారణాలతో ఇప్పటికీ దేశంలో క్రీడలు పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతున్నాయని చాలామంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చెస్‌కు భారత్‌లో ఉండాల్సినంత ఆదరణ లేదని మహిళా చెస్ క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు. కామన్వెల్త్ గేమ్స్ తర్వాత దేశంలో క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు చాలా మెరుగయ్యాయి. అయిన ప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చితే ఇంకా చాలా మెరుగవ్వాల్సి ఉంది. ఇప్పటికీ దేశంలో క్రికెట్‌దే ఆధిపత్యం. అయితే, క్రీడా అభిమానులు, మీడియా పురుషుల క్రికెట్ జట్టుకు ఇచ్చినంత ప్రాధాన్యత, మహిళల జట్టుకు ఇవ్వడంలేదు. క్రికెటర్లకు వచ్చినంత గుర్తింపు ప్రపంచ, ఏషియన్, కామన్వెల్త్ ఛాంపియన్లకు రావడంలేదు. ఖేలో ఇండియా గేమ్స్‌లో బాలికలు పతకాలు సాధిస్తున్నారు. షూటింగ్‌లో పలు అంతర్జాతీయ పతకాలు సాధించిన 17 ఏళ్ల రామ్ కిషన్ భాకెర్ తమకు పెద్దగా ప్రచారం రావడం లేదని అంటోంది. మాలావత్ పూర్ణ లాంటి వారెందరో పర్వతారోహణలో రాణించారు. దేశానికిపేరు తెచ్చారు. ఇలాంటి వారిని ప్రోత్సహించాలి. కొన్ని చిన్న గ్రామాల్లో ఆటల గురించి ఏమాత్రం అవగాహన ఉండదు. పోటీల గురించి కొంతమంది గ్రామీణులకు తెలియదు. కానీ, కాస్త దృష్టి పెడితే ఆ ఊళ్లలోనే మెరుగైన ఆటగాళ్లు దొరుకుతారు.

# జనసేనలో వైసిపి మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక**

**అమరావతి,మార్చి7(జై భీమ్ న్యూస్):**

వైసీపీలో ఉన్న కొందరు ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, ప్రజాప్రతినిధులు ఇలా.. చాలా మంది ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీలో చేరుతున్నారు.. ఇప్పటికే టీడీపీ, జనసేన, బీజేపీలో పలువురు నేతలు చేరిపోయారు.. ఇక, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా జనసేనలో చేరిపోయారు.. గతంలోనే వైసీపీకి రాజీనామా చేసిన ఆయన.. ఈ నెల 3వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా పెండెం దొరబాబు చేరికకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. శుక్రవారం అధికారికంగా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.. మరికొందరు నేతలు.. కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. కాగా, గత ఏడాది ఆగస్టులో వైసీపీకి రాజీనామా చేశారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. రెండు మూడు నెలలుగా పరిస్థితులు మారాయని.. అందుకే వైసీపీకి రాజీనామా చేశానని ఆయన స్పష్టం చేశారు.. నియోజకవర్గ అభివృద్ధి కోసం పిఠాపురంలోనే ఉంటానని పేర్కొన్నారు. ఇక, తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియదని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి కోసం పిఠాపురంలోనే ఉంటానని పేర్కొన్నారు.. అనుచరులు, కార్యకర్తలతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు.. ఆ తర్వాత పవన్ కల్యాణ్‌కు కలిసి జనసేనలో చేరికకు లైన్ క్లియర్ చేసుకున్న ఆయన.. తన అనుచరులతో కలిసి ఈ రోజు జనసేన గూటికి చేరారు.. ఇక, 2019 ఎన్నికల్లో పిఠాపురం నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు దొరబాబు.. అయితే 2024లో జరిగిన ఎన్నికల్లో పిఠాపురం నుంచి జనసేనాని పవన్ కల్యాణ్ బరిలోకి దిగడంతో.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న దొరబాబుకు వైఎస్ జగన్ టికెట్ నిరాకరించారు. పవన్‌పై పోటీగా వంగా గీతను బరిలోకి దింపారు.. కానీ, ఈ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ గ్రాండ్ విక్టరీ కొట్టిన విషయం విదితమే. తాజా పరిణామాలతో పిఠాపురంలో ఎలాంటి రాజకీయ వాతావరణం ఉంటుందో వేచిచూడాలి.




# దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

**డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు**
**దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే**
**ఎక్కడా అధికారంలో లేకపోవడంతో**
**కక్షతీర్చుకునే ప్రయత్నం**
**ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి**
**సంచలన వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,మార్చి7(జై భీమ్ న్యూస్):**

దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ పక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మద్యనిషేధంపై మాట్లాడే హక్కు మీకెక్కడిది

**కల్తీ మద్యంతో ప్రాణాలు తీసిన చరిత్ర మీది**
**మండలిలో ఎదురుదాడికి దిగిన మంత్రి కొల్లు రవీంద్ర**

**అమరావతి,మార్చి7(జై భీమ్ న్యూస్):**

మద్య నిషేధంపై మాట్లాడే హక్కు వైసీపీ నేతలకు లేదు అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో చాలా మంది అనారోగ్యానికి గురయ్యారని, జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 42 మంది మరణించారన్నారు. బెల్టు దుకాణాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, నాసిరకమైన 29 మద్యం బ్రాండ్ల అమ్మకాలను నిలిపివేశాం అని తెలిపారు. తాగేవాళ్లను ఒక్కసారిగా మార్చలేమని, ఇది క్రమేపీ జరగాల్సిన పక్రియ అని మంత్రి పేర్కొన్నారు. శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు. 'గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ తాగి చాలామంది చనిపోయారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 42 మంది మరణించారు. గతంలో మద్య నిషేధంపై మీ నాయకుడితో మాట్లాడారా?. మద్యంపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు. మద్యపాన నిషేదం చేస్తామని చెప్పి చేశారా?. దశల వారీగా మారుస్తామన్నారు? మార్చారా?. మద్యం షాపులు తాకట్టు పెట్టి అప్పులు కూడా తెచ్చారు. బెల్టు దుకాణాలపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. నాసిరకమైన 29 మద్యం బ్రాండ్ల అమ్మకాలను నిలిపివేశాం. తాగేవాళ్లను ఒక్కసారిగా మార్చలేము.. ఇది క్రమేపీ జరగాల్సిన పక్రియ' అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. త ప్రభుత్వంలో 66,967 బెల్టు షాపులు ఉండేవని ఆయన చెప్పారు. మద్య నిషేధంపై మాట్లాడే హక్కు వైకాపా నేతలకు లేదన్నారు. గతంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై దర్యాప్తు జరుగుతోంది' అని కొల్లు రవీంద్ర చెప్పారు.

# రజకులను ఎస్సీలో చేర్చాల్సిందే

**న్యాయం కోసం ఆ వర్గాలు చూపు**

**హైదరాబాద్,మార్చి7(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ఉద్యమ సమయంలో రజకులను ఎస్సీలలోకి, కాయితీ లంబాడీలు, వాల్మీకి బోయలు, వడ్డెరలను ఎస్టీలలోకి చేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఇప్పుడా హామీ ఏమయ్యిందని ఆయా వర్గాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ముస్లింల రిజర్వేషన్ల నేపథ్యంలో తమ సంగతేంటని అంటున్నారు. అయితే ప్రస్తుతం ఈ విషయం గురించి పెద్దగా మాట్లాడటం లేదు. తమ సామాజిక స్థితిని మార్చుకోవాలని రజకులు, వాల్మీకి బోయలు, కాయితీ లంబాడీలు, వడ్డెరలు దశాబ్దాల కాలంగా చేస్తున్న పోరాటాల గురించి పెదవి విప్పడంలేదు. సమాజంలో నిజంగా అణగారిన వర్గాల వారిని ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం అయితే ఈ వర్గాలు కోరుతున్న విధంగా వారిని ఎస్సీ, ఎస్టీ జాబితాల్లోకి చేర్చడంపై కూడా అసెంబ్లీలో చర్చించాలని కోరుతున్నారు. అందరి ఆమోదంతో ఈ వర్గాల గురించి కూడా ఒక నిర్ణయానికి రావాలి. సచార్ కమిటీ నివేదిక ప్రభుత్వానికి ఎప్పుడో అందినా గడిచిన మూడేళ్ల కాలంలో దానిని పట్టించుకోకుండా బుట్టదాఖలు చేశారని కొందరు వాదిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ పాలకులు బిసి రిజర్వేషన్ల గురించి హడావిడి చేస్తున్నారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి పొందాలన్న పథకంతోనే తప్ప సమాజంలో అణగారిన ఆ వర్గాల వారికి మేలు చేయాలన్న ఉద్దేశంతో కాదన్నది వారి అభిప్రాయం. వాస్తవానికి తమిళనాడులో ముస్లింలకు 3.5 శాతం రిజర్వేషన్లు మాత్రమే ఇస్తున్నారు. అలాగే అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలలో లో 80 శాతం రిజర్వేషన్లు ఉన్నాయన్నది ప్రభుత్వవాదన. అయితే ఆయా రాష్ట్రాలలో అత్యధికంగా గిరిజనులే ఉంటున్న కారణంగా రాజ్యాంగంలో ఇచ్చిన వెసులుబాటు మేరకు వారికి ఆ రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. ఇవి కాదనగలమా అని అంటున్నారు. వెనకబాటుకు, సామాజిక వివక్షకు గురయిన అనేక వర్గాలకు కూడా న్యాయం చేయాలని కోరుతున్నారు.

# మనుషుల స్వార్థం ముదిరిపోతుంది

మొదటి పేజీ తరువాయి

పావులుగా వాడుకుంటూ అడ్డగోలు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. రహస్యంగా ప్రభుత్వ వ్యవస్థలతో ఆడుకుంటే దాని పర్యావ స్థానాలు అంతకు రెట్టింపు స్థాయిలో మనతో ఆడుకుంటాయి అన్న సంగతిని ఎవరు మర్చిపోవద్దన్నారు. కొన్ని ప్రభుత్వ వ్యవస్థలలోనైతే మంచి తలపెట్టాలనే ఆలోచన కలిగిన అధికారులను కూడా వ్యక్తిగత స్వార్థాల కోసం కట్టడి చేయిస్తూ వ్యవస్థల పట్ల వాళ్ల.... వాళ్ల వ్యక్తిగత కుట్రలను బలపరుచుకుంటున్నారన్నారు. తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లుగా వ్యవస్థల పట్ల వ్యవస్థ వ్యతిరేక పనులకు పూనుకుంటున్న స్వార్థపరులను ఆయా వ్యవస్థలతో పాటు సమాజం గుర్తించలేకపోతుందనుకోవడం పచ్చి మూర?త్వం అన్నారు. 80 శాతం ప్రభుత్వ వ్యవస్థలలో పనిచేస్తున్నవారిలో నటిస్తున్న అధికారులే ఎక్కువైపోయారన్నారు. ఎక్కడో ఒక్క కాడ వ్యవస్థ కొరకు,నిజాయితీ పనిచేస్తున్న వాళ్లపై వ్యక్తిగతంగా కక్షలు పెంచుకొని వేధింపులకు గురిచేస్తే తప్ప పైశాచిక ఆనందం దొరుకదనేవిధంగా ఆరాటపడుతున్నారన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో నిత్యజీవానికి అత్యవసర వ్యవస్థలుగా.... కొనసాగుతున్న ప్రభుత్వ రంగ పట్ల అధికారుల తీరు ఏమాత్రం బాగలేదన్నారు. పైసా సంపాదన కోసం ప్రాణాలనైన తీసేస్థాయికి దిగజారుతున్న అధికార స్వార్థపరుల పట్ల వ్యవస్థలు అప్రమత్తం కావాలన్నారు.నిండు శత్రువుల్లా తయారైపోయినళ్లంతా నిండు స్నేహితుల్లా నటిస్తూ వ్యవస్థలను దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటు వ్యాపారంలా తయారు చేస్తున్న దొంగ వెధవల పట్ల తిరుగు బాటు ఉద్యమాలు జరగాలన్నారు. కొంతమంది వెదవలు ప్రభుత్వాన్ని వ్యవస్థలను బజారున కీడ్చడంలో లెక్కలేనంత శక్తియుక్తుల్ని ప్రదర్శిస్తున్నారన్నారు. మంచివాడు నటించాల్సిన పని లేదన్నారు మోసగాళ్ల నటనను ఉన్నతాధికారులు గుర్తించలేకపోవడం ఎంతటి దుర్మార్గమో పైగా వ్యవస్థల నాశనాలకు వాళ్లనే వెనకేసుకుని తిరుగుతుండడంతో పాటు అధికార వ్యవస్థలను అలాంటి వాళ్లతోనే నడిపిస్తుండడం ఎంత సిగ్గుమాలినతనంగా మారిపోయిందో నేటి దినాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ వ్యవస్థలను పసిగడితే స్పష్టంగా అర్థమవుతుందన్నారు. వ్యవస్థల నాశనాలకు రహస్య నివేదికలను సిద్ధపరచుకుంటున్న మూరు?లను పిచ్చికుక్కల కింద జమ కట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ రంగాలలో సిద్ధపరుస్తున్న నివేదికల ఆధారాలను పబ్లిక్ క్షేత్రంలో, ఆయా వ్యవస్థల వెబ్సైట్లో పొందుపరచాలన్నారు. తప్పులకు పాల్పడడం లేదన్నప్పుడు వ్యవస్థల నడుపుదలలో కొనసాగిస్తున్న ఆధారాలను రహస్యంగా ఎందుకు దాస్తున్నారన్నారు. ఆధారాలు వెబ్సైట్లో పొందుపరచడం వల్ల అధికారుల నిజాయితీని నివృత్తి పరుచుకుంటూ బలపరచుకోవచ్చు కదా అంటూ సూచించారు. వ్యవస్థలను నాశనం చేయడానికి చేతగాని సవటలు మహిళలను రాజకీయ పావులుగా వాడుకుంటున్నారన్నారు. నేడు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా ఎంతమంది అధికారులు మహిళలను సొంత కుటుంబ సభ్యురాల్లా గౌరవిస్తున్నారో గుండెల మీద చేయి వేసుకొని ప్రమాణం చేసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులలో ఉన్న మహిళలకిస్తున్న గౌరవం వ్యవస్థలలో ఉన్న మహిళలకు కూడా ఇచ్చి తీరాలన్నారు. ఇంట్లో మహిళలను ఒకరకంగా చూస్తూ వ్యవస్థలో మహిళలను మానసిక వేధింపులకు గురిచేస్తూ మహిళా దినోత్సవ వేదికల్లో పతాకస్థాయి సందేశాలను ప్రసంగిస్తూ పైన పటారం లోన లోటారంలా మెదులుతున్నారన్నారు. ఏ ప్రభుత్వ వ్యవస్థలోనైనా నచ్చినవాడు ఎన్ని మోసాలు, ఎన్ని అవినీతి పనులు, ఎన్ని అక్రమాలకు ఓపాల్పడిన, వాన్ని మెచ్చుకొని మెడల మీద వేసుకుంటూ గోప్పోనిలా ప్రచారం చేయడానికి ఉన్నతాధికారులే ఉన్నత స్థాయిలో దిగజారుడుతనాన్ని ప్రదర్శించాక వ్యవస్థల బాగుపాటు ఎలా సాధ్యమవుతుందన్నారు. రాజకీయాల్లో కూడా తలకు మాసిన పనులను కొనసాగిస్తున్న నాయకులు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. ఎన్నో ప్రమాణాలు చేసి ఎన్నో హామీలిచ్చి గెలుపొందారో దేశవ్యాప్త రాజకీయాలను గమనిస్తే కళ్ళు చెదిరే నిజాలు వెలుగు చూడగలమన్నారు. రాజకీయమైన, ప్రభుత్వ వ్యవస్థలైన వ్యక్తిగత స్వలాభాలకోసం కాకుండా నిస్వార్థపు అభివృద్ధి కోసం నిలువుటద్దంల నిజాయితీని ప్రదర్శించి చూపించాలన్నారు. 100 అబద్ధాలు ఆడైనా ఒక్క నిజాన్ని గెలిపించుకోవడం కోసం కృషి చేయడంలో తప్పులేదు గాని ఒక్క నిజాన్ని ఓడించడం కోసం 100 మంది వంద రకాలుగా వందల అబద్ధాలను ఆడుతూ,100 రకాల మోసాలకు పాల్పడుతుండడం అన్ని వ్యవస్థలలో సర్వసాధారణంగా జరిగిపోతుందన్నారు. నిజం నిప్పులాంటిదని సంబోధిస్తూ అది కాలే రోజు మొదలైనప్పుడు దానిలో అధికారుల అబద్ధాలు, మోసాలు, కుట్రలు,కుతంత్రాలు, పగలు, అవినీతి అక్రమాలు అగ్నిమంటల్లో కాలిపోక తప్పదన్నారు. ఆట్టి దానిలో ఎలాంటి స్వార్థం లేదని స్పష్టం చేస్తూ మనుషులైన, నాయకులైన, అధికారులైన, అవినీతిపరులైన,నిజాయితీపరుల జవాబుదారీ ముందు తలదించుకోక తప్పదన్నారు. అహంకారం బలాన్ని చేకూరుస్తే బలం అధికారాన్ని ఇస్తుందన్నారు..... అధికారం గర్వంతో మొదలై పతనావస్తకు చేరినప్పుడు వ్యక్తులకు నెత్తికెక్కిన కండ్లు కిందకు దిగజారుతాయన్నారు. కాలం పరిపూర్ణమైన సంపూర్ణ శక్తి కలిగినదని దాని విలువ ఏ వ్యక్తికైనా ఒకే రకమైన సమాధానాన్ని ఇస్తుందన్నారు.....అధికార దాహం అవినీతి సొమ్ము సంపాదించుకునే మనుషుల జీవితాలను వెంటాడడమే కాకుండా వాళ్ల...వాళ్ల కుటుంబాలను తరాలను అంటిపెట్టుకొని వెంటాడుతూ రెట్టింపు లెక్కలు చెల్లించే వరకు వదిలిపెట్టదన్నారు. మంచి చేస్తున్నట్టు నటించడం చెడు పనులకు శ్రీకారం చుట్టడం ఉన్నతాధికారుల స్వభావానికి తగదన్నారు. వ్యవస్థలలో చెడుతలపెడితే ఎంతటి వారైనా మూల్యం చెల్లించక తప్పదన్నారు. నిజాయితీని ప్రదర్శించడంలో మేము సైతం ముందు వరుసలో ఉంటామని జై భీమ్ సంస్థ అధినేతగా గర్వంగా చెప్పుకోగలమన్నారు. గవ్వ రాకడ కోసం రోజులో గంటల తరబడి నిజాయితీని ప్రదర్శిస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన వారసులంగా జీవితాంతం నిస్వార్థపు సేవను కొనసాగించుటకు సంసిద్ధులమన్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకోవడంలో మేము చూపిస్తున్న నిజాయితీని, నిష్పక్షపాతాన్ని, అణిచివేతను అనుభవిస్తూ గర్వంగా, ఆదర్శంగా నిలుస్తున్న జీవనశైలిని అన్ని వ్యవస్థలలో అన్ని రాజకీయ పార్టీలలో అధికారులలో చూడాలని కోరుకుంటూ ఎదురు చూస్తున్నామన్నారు.

## సంపాదనలో సగం మద్యానికే ఖర్చు

### ఖజానాను ముంచుతున్న సబ్సిడీలు

### నగదు బదిలీ పథకాలతో దుబారా

విజయవాడ,మార్చి7(జై భీమ్ న్యూస్): కూలీనాలీ చేసుకునే పేదలు తమ డబ్బులో ముప్పావు వంతు మద్యానికే తగలేస్తున్నారు. మద్యం ధరలు పెరిగినా అమ్మకాలు తగ్గడం లేదు. కిలో రూపాయి బియ్యాన్ని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. సబ్సిడీ పథకాలకు ప్రజలను అలవాటు చేసి వారిని నిర్వీర్యులుగా చేయడం లో ప్రభుత్వాలు పోటీపడుతున్నాయి. నగదు బదిలీ పథకాలు ఇబ్బడిముబ్బడిగా సాగుతున్నాయి. తమ సొంత ఖజానా నుంచి ఇస్తున్నట్లుగా ప్రస్తుతం గ్రామాల్లో కూలీలు దొరకడం కష్టంగా మారింది. వ్యవసాయ కూలీల సంగతి చెప్పనక్కర్లేదు. జిఎస్టీతో ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్న కేంద్రం దుబారా ఖర్చులు మాత్రం తగ్గించుకోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల పన్నులు కట్టలేక మధ్యతరగతి ప్రజల నడ్డి విరుగుతోంది. పన్నులు కట్టే ప్రజలకు జవాబుదారీ లేకుండాపోతోంది. ధరల విషయంలో పల్లెలకు పట్టణాలకు తేడా లేకుండా పోయింది. కూలీనాలీ చేసుకునే వారు కిక్కులేనిదే ఉండడం లేదు. దీంతో సంపాదించిన దాంట్లో అధిక భాగం తాగడానికే తగలేస్తున్నారు. ఉపాధిహామీ కింద నిర్మాణాత్మక పనులు చేయించాలన్న డిమాండ్‌పై కేంద్రం నిర్ణయాలు తీసుకోవడం లేదు. వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న వినతులను పక్కన పెట్టింది. ఉపాధి హామీకింద ఏటా వేలాది కోట్లు ఖర్చు చేస్తున్నా పనికి వచ్చే పనులు జరగడం లేదు. దీనిని సమీక్షించాలన్న కనీస పరిజ్ఞానం కూడా ప్రభుత్వానికి కలగడం లేదు. దీంతో గ్రామాల్లో వ్యవసాయ కూలీలు కరువయ్యారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో కూలీలు ఎందుకు దొరకడం లేదన్న ఆలోచన చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా రూపాయికే కిలో బియ్యం పథకాన్ని కొనసాగించడం సరికాదు. దీనిని తొలగించడం వల్ల వేలకోట్ల రూపాయల వృధాను అడ్డుకోవచ్చు. అయినా సమీక్షించడంలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సాహసిం చడం లేదు. రూపాయికి చాయ్ కూడా రాని రోజుల్లో ఇంకా ఈ పథకం కోసం వేలకోట్లు ప్రజల దనాన్ని దుబారా చేస్తున్నారు. ఈ బియ్యం పథకం ప్రభుత్వాలకు గుదిబండగా మారినా గంట కట్టేదెవరన్నది సాహసించడం లేదు. ఓట్లతో ముడిపడి ఉన్న ఈ పథకాన్ని తొలగించాల్సిందే. తెలుగు రాష్ట్రాల ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతున్న కిలో రూపాయి బియ్యాన్ని తక్షణం తొలగించడం ద్వారా ప్రజల సొమ్ముకు రక్షణగా నిలవాలి. ఆర్థిక మాంద్యంతో అతలా కుతలం అవుతున్న ప్రస్తుత తరుణంలో ఈ పథకంపై సమీక్షించి అక్రమాలను అరికట్టాలి. కొందరికి ఈ పథకం వరంగా మారింది. బియ్యాన్ని హోటళ్లకు అమ్ముకుంటున్న ఘటనలు కూడా ఉన్నాయి. మరోవైపు కిలో రూపాయికే ఇస్తున్న చౌక బియ్యం అక్రమంగా రాష్ట్రాల సరిహద్దులు దాటుతున్నాయి. పేదలు కడుపునిండా తినాలన్న ఈ పథకం ఇప్పుడు కొందరికి వ్యాపారంగా మారింది. మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. అలాగే రీసైక్లింగ్ పేరుతో సన్నబియ్యంగా మార్చి అమ్ముకునే వ్యాపారంగా మారింది. చెక్‌పోస్టులు,తనిఖీ కేంద్రాలు, పోలీసులు ఉన్నా బియ్యం రవాణాను అడ్డుకోలేకపోతున్నారు. ఎవరి స్థాయిలో వారికి మామూళ్లు అందుతుండటంతో వ్యాపారం జోరుగా సాగుతోందన్నది కఠోర సత్యం. ఫలితంగా పేదలపేరుతో సర్కార్ అందచేస్తున్న బియ్యం అక్రమార్కుల జేబులు నింపుతున్నాయి. ఇక కొందరు ఈ బియ్యాన్ని అమ్ముకుని సన్నబియయం కొనుక్కుని తింటున్నారు. చాలామంది తెల్ల రేషన్ కార్డుదారులు ఈ బియ్యాన్ని అమ్ముకోవడానకే ఇష్టపడుతున్నారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు సంగతి ఎలా ఉన్నా లక్ష్యం మాత్రం నీరుగారుతోంది. తద్వారా ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న నిధులు వృధా అవుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ సబ్సిడీ తొలగించి నగదు బదిలీ చేపట్టింది కేంద్రం. దీంతో గ్యాస్ సబ్సిడీలో కొంతయినా అక్రమాలను అరికట్టగలిగారు. బియ్యం పథకం కోసం సబ్సిడీ రూపంలో వేలకోట్లతో పాటు పెద్ద యంత్రాంగం పనిచేయాల్సి వస్తోంది. ఇలాంటి దుబారాను అరికట్టి నిజమైన పేదలకు లబ్ది చేకూర్చేలా కార్యాచరణ చేయాలి. బియ్యం పథకాన్ని ఎత్తేసే ఆలోచన చేస్తే మంచిది. రూపాయికి విలువ లేని సమయంలో కిలో బియ్యాన్ని అందచేసి అక్రమాలకు తావీయకుండా దీనిని ఎప్పుడో తొలగించాల్సింది. రైతు బజార్లను పటిష్టం చేసి అక్కడే అన్ని సరకులను తక్కువ ధరలకు అమ్మితే పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసినవారం అవుతాం. అంతేగాని రూపాయికే బియ్యం ఇచ్చి వృధాను ప్రోత్సహించడం ప్రభుత్వాలకు మంచిది కాదు. ఉమ్మడి ఏపిలో సబ్సిడీ బియ్యం ధరను పెంచినందుకు అప్పట్లో సిఎంగా ఉన్న చంద్రబాబుపై విమర్శలు చేశారు. ఆరోజుల్లోనే ఆయన దీనిని ఐదు రూపాయలకు పెంచారు. కానీ ఇప్పుడు రూపాయికే బియ్యం కావడంతో అక్రమ వ్యాపారానికి తెరతీసారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలకు బియ్యం సేకరణ తలకు మించిన భారంగా మారింది. జాతీయ భద్రత చట్టం కింద కొంత కేంద్రం సబ్సిడీ బియ్యాన్ని అందిస్తోంది. మిగిలిన లక్షల కార్డులకు పంపిణీ చేస్తున్న బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీ భరించాల్సి వస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం పడుతోంది. ఇదంతా ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న సొమ్ము అని పాలకులు గుర్తించాలి. దీనిపై తోణం సమీక్షించి ధరలను పెంచడంతో పాటు, అక్రమాలను అరికట్టాలి. బయోమెట్రిక్ తీసుకుని వచ్చినా బియ్యాన్ని అమ్ముకుంటూనే ఉన్నారు.

## బిజెపిలో మహిళలకు సముచిత గౌరవం

న్యూఢిల్లీ,మార్చి7(జై భీమ్ న్యూస్):

బిజెపిలో మహిళలకు సముచిత గౌరవం ఉంటుందని, సిఎం పదవి తనకు అలా వచ్చిందేనన ఢిల్లీ సిఎం రేఖాగుప్తా అన్నారు. అందుకు తానెంతో గర్విస్తున్నానని అన్నారు. అనుభవం లేకపోయినా ఒకేసారి ఉన్నత పదవిని చేపట్టడం ఎలా ఉందని ఢిల్లీ సీఎం రేఖా గుప్తా కు ప్రశ్న ఎదురైంది. ఓ జాతీయమీడియా సంస్థతో మాట్లాడుతూ దానికి ఆమె తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. ఉర్దూ కవి రహత్ ఇందోరి రాసిన షాయరీని ప్రస్తావించారు. ‘నేను కొమ్మల నుంచి రాలిపోయే ఆకును కాను.. ఎవరైనా ఆ తుపానుకు కాస్త చెప్పండి.. అదుపులో ఉండమని‘ అంటూ బదులిచ్చారు. ‘ముఖ్యమంత్రిని కావడం నా కల కాదు. నా దారిలో నేను పని చేసుకుంటూ ముందుకెళ్లాను. ఈ పదవి లాటరీ కాదు. మన దేశంలో మహిళలపై ఉన్న గౌరవానికి ఇది చిహ్నం. మహిళలకు గుర్తింపు ఇవ్వాలనే సిద్ధాంతంతో సీఎంగా నన్ను నియమించినందుకు ప్రధాని మోదీ, పార్టీ నేతలకు కృతజ్ఞతలు. ఈ నిర్ణయం దేశ మహిళలకు మంచి సందేశాన్ని ఇస్తుంది‘ అని గుప్తా వెల్లడించారు. గత ప్రభుత్వాల పాలనలోని లోపాలను సరిదిద్దేందుకు, అవినీతిని పారదోలేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల విజయంతో రేఖా గుప్తా ఢిల్లీ సీఎంగా నియమితులయ్యారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమెకు ఈ అవకాశం దక్కింది. సీఎంగా ఎన్నికైన వెంటనే ఆప్ విమర్శలు చేయడంతో ఆమె దీటుగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ ఢిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను రేఖా గుప్తా (ఖీ÷ఖరజీ ఉబూబిజీ) తిప్పికొట్టారు. ‘కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు దిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా..?‘ అని దీటుగా బదులిచ్చారు.

## స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాట

### సైకిల్ యాత్రతో ప్రజలతో మమేకం

కాకినాడ,మార్చి7(జై భీమ్ న్యూస్):

స్థానిక సమస్యలపై సీపీఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్ వద్ద ప్రారంభమైంది. సీపీఎం నేతలు హరిబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, ఎం.రాజశేఖర్, క్రాంతి, వి.రాజబాబు, రాజా, తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు వేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దుయ్యబట్టారు. తొమ్మిది నెలల పాలనలో కూటమి ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచారని, అదానీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని విమర్శించారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీల సమస్యతో పాటు, త్రాగునీటి ఇబ్బందులను సిపిఎం బృందానికి స్థానికులు తెలియజేశారు. అనంతరం ఉపాధ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనికి తగిన వేతనాలు రావడం లేదని, పూర్తిస్థాయిలో ఉపాధి పనులు కల్పించడం లేదని ఈ సందర్భంగా పలువురు ఉపాధి కూలీలు సిపిఎం బృందం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సైకిల్ యాత్ర బృందం మత్స్య కారులను కలుసుకోగా తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్యకారులకి తక్షణమే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకినాడకు సముద్రం అతి సమీపంలో ఉన్న 10 వేల మత్స్యకార కుటుంబాలు సముద్రం మీద ఆధారపడి జీవిస్తున్నాయని, పరిహారం అందించాలని అన్నారు. మండుటెండలో సైతం సైకిల్ యాత్ర ఉత్సాహంగా సాగుతోంది. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రలను ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కాకినాడ సుందరయ్య భవన్ నుండి సైకిల్ యాత్ర ప్రారంభమైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సైకిల్ యాత్ర కాకినాడ నుండి బయలుదేరి ఈరోజు, రేపు తాళ్లరేవు మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలిసి స్థానిక సమస్య లను అడిగి తెలుసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మండలాల్లో, పట్టణ ప్రాంతాల్లో పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 10 నెలలు గడిచినా ఉపాధి కల్పనపై చిత్తశుద్ధి లేదని, ధరలు అదుపులో ఉండడం లేదన్నారు. మరొకవైపు కరెంట్ చార్జీల భారాలు విపరీతంగా వేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ గురించి గొప్పగా చెప్పడం తప్ప ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా, సంక్షేమ పథకాలకు కోత విధిస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో కూడా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వేసవి తీవ్రత పెరగకుండానే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ తమ యాత్రలు 17 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ప్రజలంతా తమ సమస్యలను సిపిఎం దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం దృష్టికి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 22 నుండి 28 వరకు వివిధ రూపాల్లో ఆందోళన చేపడతామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్, మే నెలల్లో సమరశీల పోరాటానికి సిద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జి, కె.ఎస్. శ్రీనివాస్, ఎం. రాజశేఖర్, పలివెల వీరబాబు, సిహెచ్. రాజకుమార్, నీలపాల సూరిబాబు, సిహెచ్. రమణి లతో పాటు డి. క్రాంతి కుమార్, తిరుమలశెట్టి నాగేశ్వర్రావు, కె. సింహాచలం, కె. వీరబాబు, కె. సత్తిరాజు, మలకా రమణ, మేడిశెట్టి వెంకట రమణ, టి. రాజా, జయరాం, భూలక్ష్మి, రెడ్డి, రామకృష్ణ , సుబ్రహ్మణ్యం, కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు ధరలపై రైతుల ఆందోళన

### గిట్టుబాటు ధరల కోసం చూపు

నిజామాబాద్,మార్చి7(జై భీమ్ న్యూస్): నిజామాబాద్ పసుపు మార్కెట్‌లో ధరలు దక్కడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. పసుపు బోర్డు ప్రకటించినా అది పూర్తిస్థాయిలో తనపనిని చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఎగుమతులు పెరుగుతున్నాయని, తొందరపడి అమ్ముకోవద్దని సూచించారు. పసుపుబోర్డుతో మేలు జరుగుతుందని అన్నారు. అయితే నిజామాబాద్ జిల్లాతోపాటు జగిత్యాల, నిర్మల్ జిల్లాల నుంచి వేల పసుపు బస్తాలను తీసుకొస్తున్న రైతుల సమస్యలను పట్టించుకునే వారే లేకుండా పోయారు. మద్దతు ధర, ఇతర సమస్యను తీర్చేవారే కరువయ్యారు. పసుపు రైతులను ఏళ్ల తరబడి ఎన్నికలకు అస్త్రాలుగా వాడుకొని లబ్ది పొందిన నేతలు పసుపు ధరపై పట్టించుకోవడం లేదు. నిజామాబాద్ మార్కెట్ లో పసుపు ధర రోజురోజుకూ తగ్గుతోంది. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న రైతులకు ఈ యేడు వచ్చినంత తక్కువగా ఏ సంవత్సరం రాలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు కొనుగోళ్లపై దృష్టి సారించకపోవడం వల్ల ధర పెరగలేదు. జాతీయ, అంతర్జాతీయ ప రిస్థితుల నేపథ్యంలో వ్యాపారులు ఒడిదొడు కులను, పాత స్టాక్‌ను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు చేస్తున్నారు. గత సంవత్సరం కంటే తక్కువ ధరకు పసుపు కొనుగోలు చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. భారీగా పసుపు వచ్చిన ధర మాత్రం మారడంలేదు. పసుపునకు మద్దతు ధర కల్పిస్తాం అని ఏళ్ల తరబడి వాగ్దానాలు చేస్తున్నా ధరలు మాత్రం రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ధర నిర్ణయిస్తే తమకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ అయిదేళ్లలో పసుపు ధర భారీగా తగ్గింది.

## ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీ కావాలి

### అప్పుడే క్రీడాకారులకు అవకాశాలు

హైదరాబాద్,మార్చి7(జై భీమ్ న్యూస్):

ఓట్ల కోసం పథకాలు కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించేలా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి. అందుకు క్రీడా పాలసీని ప్రకటించాలి. మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసేందుకు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం కనీసం ఇప్పటి నుంచయినా ప్రయత్నించాలి. బాల్యంలోనే క్రీడాంశాలపై మక్కువ కల్పించి ప్రత్యేక స్పోర్ట్స్ స్కూళ్లను తెలవాలి. అందుకు ఎంత ఖర్చయినా వెరవకుండా ముందుకు సాగాలి. ఇవాళ ఇంట్లో ప్రతి మగపిల్లాడికి బ్యాట్ పట్టడం తప్ప మరో క్రీడ తెలియకుండా పోతోంది. క్రికెట్ మాత్రమే కాదు.. బ్యాడ్మింటన్ సహా అనేక ఆటలు ఉన్నా యన్న సంగతి ముందుగా తెలియ చెప్పాలి. మన ఒకప్పుడు హాకీ క్రికెట్ కంటే మిన్నగా అభిమానుల ఆదరణకు నోచుకుంది కానీ.. తర్వాత భారత జట్టు ప్రదర్శన లాగే దానికున్న ఆదరణా పడిపోయింది. అది మన జాతీయ క్రీడ అయినా దానిని పక్కన పెట్టేశాం. హాకీతో పాటు మిగతా ఆటలన్నీ కూడా ఉన్నా వాటిని ఆదరించుకోవడం లేదు. నిరాదరణ కారణంగానే కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, తదితర క్రీడలన్నీ కనుమరుగవుతున్నాయి. ప్రైవేట్ ప్రోత్సాహంతో సింధులాంటి వాళ్లు షటిల్ బ్యాడ్మింటన్ పట్టల మక్కువ పెంచుకోవడంతో ఇప్పుడు దీనికి ఆదరణ పెరగగలదు. గత కొన్నేళ్లలో బ్యాడ్మింటన్ అంచెలంచెలుగా ఎదిగి, ఆదరణ పెంచుకుని.. ఇప్పుడు దేశంలో లక్షల మంది ఆ ఆట ఆడేందుకు ముందుకొచ్చేలా.. కోట్ల మంది కీలక మ్యాచ్‌లను వీక్షించేలా చేయగలిగింది. ఇందులో పుల్లెల గోపీచంద్ పాత్ర అత్యంత కీలకం. బ్యాడ్మింటన్ బంగారు భవిష్యత్తుకు గట్టి పునాది వేశాడు గోపీచంద్. అతను నెలకొల్పిన అకాడమీ ఇప్పుడిప్పుడే వేళ్లూను కుంటోంది. దేశంలో బ్యాడ్మింటన్ ముఖచిత్రాన్నే మార్చేసిన ఘనత గోపీచంద్‌ది. ద్రోణాచార్య లాగా తర్ఫీదు ఇచ్చి మెరికల్లాంటి షటిలర్లను తయారు చేస్తున్నాడు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో బ్యాడ్మింటన్ గొప్ప పురోగతి సాధించింది. ఇప్పటికే ఆడేందుకు, చూసేందుకు మంచి ప్రత్యామ్నాయంగా మారిన బ్యాడ్మింటన్‌పై ఆసక్తి రెట్టింపవుతుందనడంలో సందేహం లేదు. అయితే ఈ స్ఫూర్తి కొనసాగాలంటే, మరిన్ని పతకాలు రావాలంటే ప్రభుత్వాల క్రీడా విధానాంలో మార్పుల రావాలి. కోచ్‌లను,క్రీడాకారులను ప్రోత్సహించాలి. అందుకే చైనా తరహాలో భారత్ ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే విధంగా తయారవ్వాలి. సింధు మ్యాచ్‌లను చూసినప్పుడు కలిగిన అనుభూతి ఇప్పుడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి నింపుతుందనడంలో సందేహం లేదు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని హనుమకొండ జిల్లా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సునీతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి కలెక్టర్ ప్రావీణ్య, డాక్టర్ రాంకుమార్ రెడ్డి, సునీత పూలమాల వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అమ్మాయిలు పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. బాలికలు ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. విద్యార్థినుల చదువులు, ఉద్యోగాల్లోనూ ముందు నిలవాలన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తాను ఢిల్లీకి వెళ్లి సివిల్స్ కోచింగ్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉన్నత సేవలు అందించే వృత్తులలో నర్సింగ్ ఒకటని, క్లిష్ట పరిస్థితుల్లోనూ సేవలందించడంలో నర్సుల సేవలు ఎంతో ప్రాముఖ్యమైనవని అన్నారు. మహిళా దినోత్సవం నేపథ్యంలో కళాశాల విద్యార్థినులు అద్భుతంగా నృత్యాలు చేశారని, మహిళా దినోత్సవ ఏర్పాట్లు చాలా బాగున్నాయని అన్నారు. కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు శక్తిమంతులు, ధైర్యవంతులు అని అన్నారు. మహిళలు ఎంతోమంది ప్రపంచ వ్యాప్తంగా భిన్న రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమేనని అన్నారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు వివిధ రంగాలలో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. విద్యార్థినులు ఉన్నత స్థానం సాధించాలని ఆకాంక్షించారు. మహిళా దినోత్సవ నేపథ్యంలో కళాశాల విద్యార్థినులు స్పందిస్తూ తమ తల్లినే స్ఫూర్తి అని పేర్కొన్నారు. తాము జీవితంలో లక్ష్యం చేరేందుకు తల్లి ప్రోత్సాహంతో ముందుకు సాగేలా స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. మహిళా దినోత్సవం నేపథ్యంలో నర్సింగ్ కళాశాల విద్యార్థినులు మహిళల గొప్పదనం తెలియజేస్తూ ప్రదర్శించిన నృత్యాలు కేరింతలు పెట్టించాయి. నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



## జెఎన్టీయులో పెల్వి ఈస్ ప్రోడక్ట్‌ను ప్రారంభించిన జెఎన్టీయు వీసీ కిషన్ కుమార్ రెడ్డి

కూకట్ పల్లి మార్చ్ 07( జై భీమ్ న్యూస్)




మహిళలు యూరిన్ సమయంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకొంటున్నారని,సమస్య ను దృష్టిలో పెట్టుకొని జెఎన్టీయు విద్యార్థులు ప్రతిష్టత్మాకంగా పరిశోధన చేసి పెల్వి ఈస్ అనే ప్రోడక్ట్ ను అందుబాటులోకు తీసుకోని రావడం అభినందనీయమని జేఎన్టీయూ సి వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. గత 4సంవత్సరాలు కష్టపడి తమ విద్యార్థులు ఇంతమంచి ప్రోడక్ట్ ను తయారు చేసారనీ కొనియాడారు. అనంతరం టెకరో సంస్థ సీఈఓ నిశాంత్ కుమార్ మార్తా మాట్లాడుతూ మహిళలు మేనోపాజ్ సమయంలో తెలియకుండానే యూరిన్ లీక్ అయితుందని దానికి పరిష్కారం పెల్వి ఈస్ అని అన్నారు. ప్రపంచంలో ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు ఈ సమస్య తో బాధపడుతున్నారని అన్నారు. కష్టపడి ఈ ప్రోడక్ట్ ను తయారు చేశామని, వచ్చే నెల నుండి అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ ఫిజియో సునీత పటేల్, జెఎన్టీయు రిజిస్టార్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్




శేర్లింగంపల్లి మార్చి 07 (జై భీమ్ న్యూస్)

శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లో కట్టెల మండిలో గత కొన్ని సంవత్సరాలుగా కట్టెల మండి ఓనర్ శ్రీనివాస్ దగ్గర శ్రీకాకుళానికి చెందిన కార్మికుడు దుర్యోధన అక్కడ పని చేయడం జరుగుతుంది... కట్టెల మండిలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు గుండెపోటు రావడంతో దుర్యోధన అనే కార్మికుడు మరణించడం జరిగింది... మరణించిన కార్మికుడు దుర్యోధన కుటుంబ సభ్యులకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని వాళ్ళ కుటుంబ సభ్యులు, బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ను ఆశ్రయించారు.. వెంటనే స్పందించిన రవిసింగ్ మియాపూర్ కట్టెల మండి ఓనర్ శ్రీనివాస్ దగ్గరికి వెళ్లి చనిపోయిన దుర్యోధన కుటుంబానికి ఏలాంటి ఉపాధి లేకపోవడంతో కుటుంబ సభ్యులకు ఎలాగైనా తగిన ఆర్థిక న్యాయం జరగాలని ఆ కుటుంబానికి, మూడు లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది.. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## కర్ణాటక సామరస్య కమిటీ (రి) సంఘంలో చేరిన పలువురు

బెంగళూరు జై భీమ్ న్యూస్ :

కర్ణాటక సామరస్య కమిటీ (రి) సంఘంలో కర్ణాటక రాష్ట్రా బెంగళూరు ఉత్తర హళ్లి చెందిన పలువురు దళిత నేతలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు కర్ణాటక సామరస్య కమిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనల్లీ కృష్ణప్ప నేతృత్వంలో చేరారు. దీనిపై కర్ణాటక రాష్ట్ర సామరస్య కమిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనల్లీ కృష్ణప్ప మాట్లాడుతూ సంఘం తరపున నిరుపలేదలకు, మురికివాడల పెద ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం పేదల కష్ట కాలంలో ఉండగా ఉండి వాళ్ళ సమస్యలు పరిష్కరించి పేదలకు తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, కరెంటు, ఇడ్ల స్థలాల కోసం నిరంతరం పోరాటం చేయడం నా బాధ్యత అందుకే చాలా మంది మహిళలు, పురుషులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు మా సంఘంలో చెరి వారి సమ్యస్యలు తెలియజేస్తారు. వారి సమస్యలు పరిష్కారం చేస్తూ ఉంటాను. అందుకే చాలా మంది మా సంఘంలో చేరుతున్నారు అని తెలిపారు.




## సమాజం పురోగమించాలంటే మహిళల అభివృద్ధి అనివార్యం

వరిపల్లి అనిల్ కుమార్

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్



ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే మహిళా దినోత్సవం, మహిళల సాధించిన విజయాలను గుర్తు చేసుకోవడమే కాకుండా, ఇంకా సమానత్వం, భద్రత, విద్య, ఉపాధి అవకాశాల పరంగా మహిళలకు న్యాయం జరగాలనే సందేశాన్ని ప్రజల్లో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహిళల చైతన్యం, హక్కులు, అభివృద్ధి అనే అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించాలని. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం, సామాజిక సంస్థలు, ప్రజలు కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ముఖ్యమైన అంశాల్లో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ప్రతి బాలిక చదువుకునే హక్కును సద్వినియోగం చేసుకోవాలి. సాంకేతిక, వృత్తి విద్యలో మహిళలు ముందుకు రావడం అవసరం. ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా స్టార్టప్‌లు, స్వయం సహాయక సంఘాలు, ప్రత్యేక బ్యాంకింగ్ సేవలు మరింత అభివృద్ధి చేయాలి. రాజకీయంగా మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు 33% రిజర్వేషన్‌ను పూర్తిగా అమలు చేసి, మహిళా నాయకత్వాన్ని పెంపొందించాలి. మహిళల భద్రతకు చట్టాలను మరింత కఠినతరం చేయడం అత్యవసరం. అలాగే, ఉచిత ఆరోగ్య సేవలు, మాతృ సంరక్షణకు పెద్దపీట వేయాలి అని అనిల్ కుమార్ తెలియజేశారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డిసిపిగా జనార్ధన్

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్




వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన క్రైమ్ డీసీపీ గా బి. జనార్దన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్ కో విభాగంలో అదనపు ఎస్పీ గా పని పనిచేస్తున్న జనార్దన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎస్.పి గా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ క్రైమ్ డీసీపీ నియమించడం జరిగింది. జనార్దన్ గతంలో ఎస్ఐ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్, ఏసీపీగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పనిచేసాడు.

## ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్



వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీగా అంకిత్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంకిత్ కుమార్ గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ట్రైనీ ఐపిఎస్ గా పని చేశారు.ప్రస్తుతం డీసీపీగా వున్న రవీందర్ సిఐడి విభాగం ఎస్పీగా బదిలీ అయ్యారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్



వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్ 2011ఐపిఎస్ బ్యాచ్ కు చెందినవారు. 2012 సంవత్సరంలో ములుగు ఏ. ఎస్పీ, వరంగల్ రూరల్ ఓ ఎస్ డి గా పని చేశారు. అనంతరం ఎల్.బి నగర్ డిసిపి గాను, ఎస్పీగా జగిత్యాల్ లో పనిచేశారు. ప్రస్తుతం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ బదిలీ అయినారు.

## ఘనంగా స్వతంత్ర సమరయోధులు దాసరి మల్లయ్య అంత్యక్రియలు



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

భారతదేశ స్వతంత్రం కోసం 10సం.ల వయస్సులోనే దేశానికి అంకితమై, ప్రజాసేవకు నడుం బిగించి తనదైన ముద్రవేసుకుని రాజకీయ ప్రస్థానం ప్రారంభించి తొర్రురులో ఏకధాటిగా 25సవంత్సరాలుగా ఉపసర్పంచ్ గా, 5 సంవత్సరాలుగా పిఎసిఎస్ చైర్మన్ గా, డిసిసి ప్రధాన కార్యదర్శిగా, పీసీసీ సభ్యులుగా ప్రజసేవస్సుకై పాటుపడుతూ ప్రజలకోసం తన జీవితం అంకితం చేసిన దాసరి మల్లయ్య గురువారం రోజున తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, రాజకీయ నాయకులు, బందువులు. ఈ అంతిమయాత్ర తొర్రురులో మహసంద్రంలా సాగింది. ప్రతిఒక్కరూ ఘననివాళులు తెలియజేశారు.

## రుద్రమ మహిళ వాకర్స్ వారిచే ఆటల పోటీలు

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కేయూ మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కేయూ రాణి రుద్రమ మహిళ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు జరిగాయి. వయస్సుల వారీగా మహిళ లకు రన్నింగ్, నడక, మ్యూజికల్ చైర్, సూదిలో దార, చెంచే పరుగు తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి.ఈ పోటీలను అంతర్జాతీయ వాకర్స్ అసోసియేషన్ చీఫ్ దేశిని లక్ష్మి నారాయణ,కేయూ వాకర్స్ సంఘం అధ్యక్షుడు దగ్గుల శంకర్, ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి రాజిరెడ్డిలు ప్రారంభించారు. విజేతలకు శనివారం కేయూ బాస్కెట్ బాల్ మైదానంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు రాణి రుద్రమ మహిళ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు వజ్ర తెలిపారు.



# ఎల్ఆర్ఎస్‌ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలి

**రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్**
**మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు, ఓపెన్ స్పేస్ ఫీజు చెల్లిస్తే 25% రాయితీ**
**సబ్ రిజిస్టర్‌లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి**
**ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో పాటు ప్రో- రాటా ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్లకు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90% రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా, మండలం, గ్రామం, సర్వే నెంబర్ విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయ ,విక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూపులు తయారు చేసి ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 41,422 అందులో 15,341 ఆమోదించడం జరిగింది, 199 దరఖాస్తులకు చెల్లింపు చేయడం జరిగిందన్నారు, మిగతా దరఖాస్తులు ప్రాసెస్ లో ఉన్నాయని, ప్రజలలో అవగాహన కల్పించి, త్వరలో దరఖాస్తులు పరిశీలించి పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ జోనా, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# లింగ వివక్షకు దూరంగా మహిళ

## వారిని సమానంగా ముందుకు నడిపించాలి

## లింగవివక్ష లేని సమాజమే లక్ష్యం !

**న్యూఢిల్లీ,మార్చి7(జై భీమ్ న్యూస్):**

1975వ సంవత్సరం నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించింది. అంతేకాదు, ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం అంటే థీమ్‌తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మహిళా సమానత్వం 2025 థీమ్‌గా నిర్ణయించారు. అంటే లింగ వివక్ష లేకుండా ముందుకు సాగడం అన్నది ఈయేటి సంకల్పంగా ప్రకటించారు... స్త్రీలు సాధికారత పొందాలంటే వారి ఆకాంక్షలకు సమాజం ఆమోదం తెలపాల్సిందే. ఒక స్త్రీ అంటప్రెన్యూర్ కావాలనుకున్నా, పెద్ద పెద్ద సంస్థల్లో నాయకత్వ స్థానానికి ఎదగాలనుకున్నా, కాన్పు సమయంలో బ్రేక్ తీసుకుని నాలుగైదేళ్ల తర్వాత తిరిగి తన ఉద్యోగం చేయాలని అనుకున్నా, పెళ్లి తర్వాత పై చదువులకు వెళ్లాలను కున్నా, గృహిణిగా ఉంటూ ఇంటిపట్టునే ఏదైనా పనిచేసి సంపాదించాల నుకున్నా వారికి అడ్డుగా నిలవకపోవడమే చేయవలసింది. ఒక అధ్యయనం ప్రకారం స్త్రీలు తమ సంపాదనలో 90 శాతం కుటుంబం కోసం ఖర్చు పెడతారు. పురుషులు నలభై,యాభై శాతం ఖర్చు పెడతారు. స్త్రీలు సాధికారత పొందడం అంటే తాము ఏం చేసినా పడి ఉంటుందనే భావన నుంచి పురుషులను బయట పడేయడం అని అర్థం చేసుకోవాలి.అభివృద్ధి విధాన రూపకల్పనకు సంబంధించి నిర్ణయం తీసుకునే ప్రక్రియలో మహిళలను ఆర్థికంగా భాగస్వాములుగా ఎలా చేయవచ్చో థీమ్ హైలైట్ చేస్తుంది. భవిష్యత్ వైపు అడుగులు వేయాలంటే మహిళలను ముందుకు తీసుకుని వెళ్లడంతో పాటు, లింగవివక్ష లేకుండా చేయాలి. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ....అన్న ఆర్యోక్తిని మననం చేసుకోవడం నిరంతరంగా సాగాలి. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందు కొంటారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైననూ ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుంది. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో, ఎక్కడ స్త్రీలను దేవతగా భావించి పూజి స్తారో, అక్కడ సర్వసంపదలూ ఉండడమే కాక రథ, గజ, తురగ పదాదులతో కూడిన లక్ష్మీ దేవి అచంచలయై నిలబడుతుంది. విప్లవాత్మక మార్పుల కోసం అడుగు వేయాలని తెలిపింది. మహిళల పురోగతిని నిరోధించే సాంస్కృతిక, చారిత్రక, సామాజిక-ఆర్థిక అవరోధాల అడ్డును తొలగించాలనేది ఈ థీమ్ ముఖ్య ఉద్దేశ్యం.స్త్రీలు సాధికారత, ఆర్థిక స్వావలంబన పొందాలంటే ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా దిగువ, మధ్యతరగతి స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యతను కలిగించాలి. వ్యక్తిగత ఖర్చులు, కుటుంబ బడ్జెట్, పొదుపు, ఆదాయం తెచ్చే పెట్టుబడి... వీటి గురించి అవగాహన ఉండాలి. 'మీ జీవితం మీ చేతుల్లో ఉండాలంటే' మీ దగ్గర ఎంత డబ్బు ఉండాలి... అందుకు ఏమి చేయాలో తెలుసుకోవాలి. సొంత ఆస్తి, స్వీయపేరు మీద పాలసీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు, షేర్లు, ఎమర్జన్సీ ఫండ్ కలిగి ఉండటం, డిజిటల్ పరిజ్ఞానం పొంది ఉండటం? అంటే ఆర్థిక లావాదేవీలు ఫోన్‌మీద, కంప్యూటర్ మీద చేయగలిగి వేగంగా పనులు నిర్వర్తించ గలగడం. కుటుంబ సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అనుకుంటే కుటుంబంలో కీలకమైన వాటాదారైన స్త్రీ ఎంత ఆర్థిక సమృద్ధితో ఉంటే దేశ సమృద్ధి అంతగా పెరుగుతుంది. ఉమెన్స్ డే సందేశం అదే. స్త్రీలు సాధికారత ఎప్పుడు పొందుతారంటే ఆర్థికంగా వారు స్వేచ్ఛ పొందినప్పుడు. స్త్రీలకు సామాజికంగా, కుటుంబ పరంగా హక్కులు ఉంటాయి. అయితే ఆ హక్కులను దక్కించు కోవాలంటే వారికి ఆర్థిక ఆత్మవిశ్వాసం ఉండాలి.'ఎవరో ఒక అయ్య చేతిలో పెట్టడానికి' అనుకునే తల్లిదండ్రులు, భర్త సంపాదన వల్ల మాత్రమే ఆమె బతకాలనుకునే తల్లిదండ్రులు ఆమె చదువును నిర్లక్ష్యం చేయడం గ్రామీణ భారతంలో నేటికీ జరుగుతూనే ఉంది. ఆడపిల్లకు ఆస్తిపాస్తులు ఇచ్చినా చదువు వల్ల వచ్చే, ఆమెకై ఎంచుకునే ఉపాధి నుంచి వచ్చే సంపాదన కలిగించే ఆత్మవిశ్వాసం వేరు. స్త్రీలను 'అదుపులో ఉంచడం' అంటే వారిని ఆర్థిక వనరుల నుంచి దూరంగా పెట్టడమే. కుటుంబపరంగా, సామాజికంగా తన జీవితం ఏ విధంగా గడవాలని స్త్రీ ఆశిస్తుందో ఆ నిర్ణయాన్ని వెల్లడించే శక్తి ఆర్థిక స్వావలంబన వల్ల కలుగుతుంది.

# మహిళల రక్షణకు పటిష్ట చర్యలు

**రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక దృష్టి**
**మహిళల రక్షణలో ముందున్న టీమ్స్**

**హైదరాబాద్,మార్చి7(జై భీమ్ న్యూస్):**

ఇప్పుడు ఎక్కువగా సైబర్ క్రైమ్ ఫ్రాడ్ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్క మహిళ కూడా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే మా వాట్సాప్ నెంబర్ కి మెసేజ్ చేయండి... ఇప్పుడు మహిళలకు అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నారు.తెలంగాణలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశాక మంచి ఫలితాలు వస్తున్నాయి. మహిళలకు అండగా అవి బాగా పనిచేస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలతో చైతన్యం చేపట్టారు. ఎపిలోనూ మహిళా శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తామని హోంమంత్రి అనిత ప్రకటించారు. గతంతో పోలిస్తే మహిళల రోణ విషయంలో ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా ఒకే తరహా కఠిన చట్టాలు రావాలి. అప్పుడే ప్రజల్లో భయం నెలకొంటుంది. ఇకపోతే షీ టీమ్స్ ఏర్పాటు చేసినప్పుడు దీనిని బలోపేతం చేసి మహిళలకు అండగా నిలవడంలో ఐపిఎస్ అధికారి స్వాతి లక్రా కృషి ప్రశంసనీయం. సిటీ పోలీస్ తరపున షీటీమ్స్ బాగా పనిచేయడంతో అనేక రాష్ట్రాల్లో దీనిని విస్తరించారు. ఇదో రకంగా తెలంగాణ షీ టీమ్స్‌కు దక్కిన గౌరవంగా చూడాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు. షీటీమ్స్ ఏర్పడినందున వారి పాత్రను,కృషిని అభినందించాల్సిందే. ఎన్నో క్లిష్లమైన సమస్యలను, కేసులను పరిష్కరించడంతో పాటు..మహిళలకు తామున్నామన్న భరోసా ఇవ్వడంలో షీ టీమ్స్ విజయం సాధించాయి. డయల్ 100, మహిళా భద్రత, షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించారు. ఉమెన్ సేఫ్టీ విషయంలో అనేక చర్యలు తీసుకున్నారు. మహిళలను వేధించినా లేదా రేప్ కేసుల్లో నిందితులకు శిక్ష ఖరారు చేయించడంలో షీటీమ్స్ కీలక భూమిక పోషించాయి. యువతులు, మహిళలు ఇక నగరంలో నిర్భయంగా ఉండొచ్చన్న భరోసా దక్కడంలో ఈ టీమ్స్ బాగా కృషి చేస్తున్నాయి. వారికి అండగా, రక్షణగా 'షి' బృందాలను ఏర్పాటు చేసి వారి భద్రతకు తెలంగాణ ప్రభుత్వం ముందడుగేసింది. జగన్ హయాంలో మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసినా లితంలేకుండా పోయింది. ప్రధానంగా మహిళల పట్ల సమాజంలో మార్పు వస్తేనే ఇది సాధ్యం. బస్టాపులు, రైల్వేస్టేషన్లు, ఆటోస్టాండ్ల వద్ద, కళాశాలల వద్ద నిఘా వేస్తారు. మహిళలను వేధింపులకు గురి చేసిన వారిని తక్షణమే అదుపులోకి తీసుకుంటున్నారు. ఆపదలో ఉన్నప్పుడు వెంటనే 100కు ఫోన్ చేస్తే తక్షణ సాయం అందిస్తామని స్వాతిలక్రా మహిళలకు సూచించారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతూ షి బృందాలకు పట్టుబడిన వారు జాగ్రత్తగా ఉండకపోతే వారిపై క్రైమ్‌షీట్ తెరుస్తారు. ఆ వివరాలు అన్ని పోలీస్‌స్టేషన్లలో అందుబాటులో ఉండేలా సెంట్రల్ డేటాలో పొందుపరుస్తారు. ఈవ్‌టీజర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తారు. చట్ట ప్రకారం శిక్షించడమే కాకుండా, మళ్లీ పట్టుబడితే నిర్భయ కేసును నమోదు చేస్తారు. ఈవ్‌టీజర్లపై నిర్భయంగా ఫిర్యాదు చేయొచ్చని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఆకతాయిల చేష్టలకు చెక్ పెట్టేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్స్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తోంది. నమోదైన కేసులే ఇందుకు ఉదాహరణ. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం వారి రక్షణ కోసం షీ టీమ్స్‌ని 2018లో ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆడవాళ్లపై వేధింపులకు పాల్పడే వారిని ఊపేక్షించ కుండా వారిపై కేసులు నమోదు చేస్తోంది ఈ మహిళ రక్షణ వ్యవస్థ. షీ టీమ్స్ ఇలాంటి కేసుల్లో పేరెంట్స్‌కి కౌన్సిలింగ్ ఇవ్వడంతో సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చిందే తడవు... ఆకతాయిలు, పోకిరీలను అరెస్ట్ చేసింది షీ టీమ్స్ వ్యవస్థ. ఎవరైనా వేధిస్తే గతంలో పోలీస్ కంప్లైంట్ ఇవ్వడానికి మహిళలు ముందుకొచ్చే వాళ్లు కాదని,కాని ఆన్‌లైన్‌లో, వెబ్ సైట్ ద్వారా అవగాహన కల్పించడంతో ఫిర్యాదులు చేయడానికి ధైర్యంగా ముందు కొస్తున్నారు.




# ఈరోజు బోధనా, బోధనేతర ఉద్యోగినిలకు లీవ్

**రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మార్చి 8వ తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు కాకతీయ యూనివర్సిటీ మహిళా (బోధనా, బోధనేతర ఉద్యోగి)నిలకు ప్రత్యేక క్యాసువల్ లీవ్ ఇస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగినిలు గమనించాలని అయన అందులో పేర్కొన్నారు.

# దేశానికి గర్వకారణం మహిళా క్రీడాకారులు

**భారత కీర్తిపతాకను ఎగరేసతున్నవారు ఎందరో**
**త్రిష లాంటి వారికి మరింత ప్రోత్సాహం దక్కాలి**

**న్యూఢిల్లీ,మార్చి7(జై భీమ్ న్యూస్):**

క్రీడా రంగంలో ఇటీవలే తెలంగాణకు చెందిన గొంగడి త్రిష తారాజువ్వలా దూసుకుని వచ్చారు. తన స్వయంకృషితో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించారు. క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. సానియా మీర్జా,సైనా నెహ్వాల్, పివి సింధు, మేరీ కోమ్,స్మృతి మందాన వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. క్రికెట్‌లో కూడా తమకు ఎదురు లేదని చూపుతున్నారు.ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి పద్మశ్రీని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది.ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థయిర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రు లు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్ లో పోటీపడినా స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది. పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతి కెక్కింది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం. సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. త్రిష లాంటి వారు దూసుకు వచ్చినా వారి సొంత కష్టమే. కోనేరు హంపి ఇలా ఎందరో ఉన్నారు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరవును నిలబెట్టేందుకు ప్రయత్నించారు. నిజానికి ముందునుంచే ప్రభుత్వాలు వీరిని ప్రోత్సహించి ఉంటే బంగారు కొండల్లా మెరిసేవారు. బేటీ బచావో..బేటీ పడావో నినాదంగా మారరాదు. వీరి స్ఫూర్తిగా తీసుకుని ఆడపిల్లలకు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఆడపిల్లల క్రీడలకు, విద్యకు ఉచిత సౌకర్యాలు, మినహాయింపులు ఇవ్వాలి. అలా చేయడం ద్వారా ఎందరినో తయారు చేసుకోవాలి. త్రిష సాధించిన విజయంతో దేశంలో మహిళా క్రికెట్‌కు మరింత ఊపు వస్తుందనడంలో సందేహం లేదు. సైనాకు తోడు సింధు, కశ్యప్, జ్వాల, అశ్విని లాంటి క్రీడాకారిణులు కూడా ప్రపంచ స్థాయికి ఎదగడంతో రాకెట్‌కు మరింత ఊపొచ్చింది.అలా అన్ని ప్రభుత్వాలు కూడాక్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు ఉండాలి.

# రెస్ట్ తీసుకుంటారా..సస్పెండ్ చేయించమంటారా ?

**మంత్రి నిమ్మలతో లోకేశ్ ఆసక్తికర సంభాషణ**

**అమరావతి,మార్చి7(జై భీమ్ న్యూస్):**



ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మంత్రి నిమ్మల రామానాయుడు అనారోగ్యంతోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. సెలైన్ బాటిల్ చేతికి పెట్టినప్పుడు వినియోగించే కాన్యులాతో ఆయన సభకు వచ్చారు. ఈక్రమంలో మంత్రి నారా లోకేశ్ ఆయనతో సరదాగా మాట్లాడారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తానంటే సస్పెండ్ చేయిస్తానని చమత్కరించారు. విశ్రాంతి తీసుకుంటారా?.. సభ నుంచి సస్పెండ్ చేయించాలా అని వ్యాఖ్యానించారు. నిన్నటితో పోలిస్తే.. ఇవాళ ఆరోగ్యం బాగానే ఉంది అని నిమ్మల బదులిచ్చారు. ఆరోగ్యం సహకరించడం తోనే అసెంబ్లీకి వచ్చానని పేర్కొన్నారు. ప్రశాంత నిద్ర వల్లే ఆరోగ్యం కుదుటపడుతుందని నిమ్మలకు మంత్రి లోకేశ్ సూచించారు. ఆయన విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వాలని డిప్యూటీ స్పీకర్‌ను కోరారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తానంటే.. సస్పెండ్ చేస్తా అని మంత్రి నిమ్మల రామానాయుడును ఉద్దేశించి మంత్రి నారా లోకేశ్ సరదాగా అన్నారు. రెస్ట్ తీసుకుంటారా?.. సభ నుంచి సస్పెండ్ చేయించాలా అని నిమ్మలను అడిగారు. అన్నా.. కొంచెం రెస్టు తీసుకోండి అంటూ నిమ్మలకు లోకేశ్ సూచించారు. మంత్రి నిమ్మల అనారోగ్యంతోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. మీకు నిత్యం కళ్లెదుట పోలవరం ప్రాజెక్ట్.. నాకు ఏమో పాఠశాలల అభివృద్ధి కనిపిస్తుంటుంది. మీరు రెస్ట్ తీసుకోకోకుంటే మీకు యాపిల్ వాచ్ కొనిచ్చి.. మీ స్లీపింగ్ టైం వాచ్ చేపిస్తా' అని మంత్రి నిమ్మల రామానాయుడుతో మినిస్టర్ నారా లోకేశ్ సరదాగా అన్నారు. 'నిన్నటితో పోలిస్తే ఇవాళ ఆరోగ్యం బాగానే ఉంది. ఆరోగ్యం సహకరించడంతోనే అసెంబ్లీకి వచ్చా' అని నిమ్మల బదులిచ్చారు. ప్రశాంత నిద్ర వల్లే ఆరోగ్యం కుదుటపడుతుందని నిమ్మలకు లోకేశ్ సూచించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# సొరకాయ ఆరోగ్య ప్రయోజనాలు...



సొరకాయ అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కూరగాయ. దీని అధిక నీటిశాతం, పీచు పదార్థం, యాంటీఆక్సిడెంట్లు శరీరానికి మంచి పోషకాలను అందిస్తాయి. బరువు తగ్గడానికి, జీర్ణక్రియ మెరుగుపరచడానికి, గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి ఇది ఉపయోగకరం. రోజువారీ ఆహారంలో దీన్ని చేర్చుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. సొరకాయ అనేది పౌష్టిక విలువలతో నిండిన అద్భుతమైన కూరగాయ. దీని అధిక నీటిశాతం, పీచు పదార్థం, పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్ల వల్ల ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిది. రోజువారీ ఆహారంలో సొరకాయను చేర్చడం ద్వారా శరీరానికి పలు ప్రయోజనాలు పొందవచ్చు. సొరకాయలో 90 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. ఇది ముఖ్యంగా వేడి వాతావరణంలో శరీరాన్ని తగినంత హైడ్రేటెడ్‌గా ఉంచేందుకు మంచి కూరగాయ. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు కూడా దూరంగా ఉంటాయి. సొరకాయలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రేగుల కదలికలను మెరుగుపరచి మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. మంచి జీర్ణక్రియ కోసం సొరకాయ సహాయం చేస్తుంది. దీని వల్ల ప్రేగులలో గట్ మైక్రోబయోమ్ సరిగ్గా పనిచేస్తుంది. సొరకాయ తక్కువ కేలరీలతో, అధిక ఫైబర్‌తో ఉంటుంది. ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. కాబట్టి తిన్న ఆహార పరిమాణాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. సొరకాయ సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తూ, అదనపు నీరు, విషపదార్థాలను శరీరంలో నుండి బయటకు పంపుతుంది. సొరకాయ తక్కువ గ్లైసెమిక్ సూచిక కలిగి ఉంటుంది. ఇది మధుమేహం ఉన్నవారికి మంచి ఎంపిక. దీనిలో ఉండే ఫైబర్ గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తుంది. కాబట్టి రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగకుండా కాపాడుతుంది. సొరకాయలో పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇందులో ఉన్న మొక్కల స్టెరాల్స్ గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. సొరకాయ ఆయుర్వేదంలో కాలేయాన్ని రక్షించే లక్షణాల కోసం వాడతారు. ఇది విషపదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. కాలేయ సంబంధిత వ్యాధులు, ముఖ్యంగా కొవ్వు కాలేయ వ్యాధి తగ్గించడంలో సహాయపడుతుంది.సొరకాయలో కోలిన్ అనే పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు పనితీరుకు మద్దతు ఇస్తుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది. సొరకాయ రసం కొన్నిసార్లు నిద్రలేమి, మానసిక అలసటకు సహజ చికిత్సగా ఉపయోగిస్తారు. సొరకాయలో విటమిన్ సి, జింక్, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మం వృద్ధాప్యాన్ని తగ్గించి, జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. మొటిమలు, చర్మం మంటలను తగ్గించడంలో కూడా ఉపయోగకరంగా ఉంటుంది. సొరకాయ సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తుంది. దీనివల్ల శరీరంలోని విషపదార్థాలు బయటకు పంపడంలో సహాయపడుతుంది. మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే మూత్రపిండాల దీర్ఘకాలిక వ్యాధి ఉన్నవారు దీన్ని మితంగా తీసుకోవాలి.

# పుచ్చకాయలు అతిగా తింటున్నారా..!

వేసవి కాలంలో పుచ్చకాయలకు ఫుల్లు డిమాండ్ ఉంటుంది. ఈ సీజన్‌లో ఈ



పండును ఎక్కువగా తింటారు. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో 92శాతం నీరు, 6శాతం చక్కెర ఉంటాయి. వేసవిలో పుచ్చకాయ తినటం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. పుచ్చకాయ శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడంలో సహాయపడుతుంది. శరీరంలో నీటి కొరతను తీరుస్తుంది. అందుకే అందరూ పుచ్చకాయను ఎక్కువగా తింటూ ఉంటారు. పుచ్చకాయను అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. పుచ్చకాయలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమాచారం ప్రకారం, పుచ్చకాయలో మంచి మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది కిడ్నీ సమస్యలను మరింతగా పెంచే అవకాశం ఉంది. పుచ్చకాయను అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంలో వాపు వస్తుంది. దీనివల్ల కాలేయం క్రమంగా బలహీనపడుతుంది. మద్యం సేవించే వ్యక్తులు దీని కారణంగా మరిన్ని సమస్యలను ఎదుర్కొంటారు. ఇది మాత్రమే కాదు డయాబెటిస్ సమస్య ఉన్నవారు పుచ్చకాయను పరిమిత పరిమాణంలో తినాలి. ఎందుకంటే ఇందులోని సహజ చక్కెర మీ బ్లడ్‌షుగర్‌ని పెంచుతుంది. పుచ్చకాయను ఎక్కువగా తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు కూడా వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.. వేసవి కాలంలో ప్రతిరోజూ పుచ్చకాయ తినడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యత దెబ్బతింటుంది. ఇది తలనొప్పి, కండరాల బలహీనతకు దారితీస్తుంది. కొంతమందికి పుచ్చకాయ తినడం వల్ల అలెర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. పుచ్చకాయను ఎక్కువగా తినడం వల్ల దద్దుర్లు, చర్మం వాపు, మొటిమలు, దురద వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయను ఎక్కువగా తినడం వల్ల శరీరం నీటితో నిండిపోతుంది. అధిక హైడ్రేషన్‌తో బాధపడాల్సి వస్తుంది. పుచ్చకాయలో మంచి మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అందువల్ల, పుచ్చకాయను ఎక్కువ మొత్తంలో తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా ఉండాలంటే పుచ్చకాయని తక్కువ మోతాదులో తినడం మంచిది.

# ఆహారంలో, తాగే నీటిలో మైక్రోప్లాస్టిక్‌లు..!

మైక్రోప్లాస్టిక్‌లు మనం తినే ఆహారంలో, తాగే నీటిలో ఉంటాయన్న విషయం మీకు తెలుసా..? ఇవి చాలా చిన్న కణాలుగా ఉండి మన శరీరంలో చేరే అవకాశం ఉంది. కానీ కొన్ని చిన్న మార్పుల ద్వారా మైక్రోప్లాస్టిక్‌ల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. మైక్రోప్లాస్టిక్‌లు మన ఆహారం నీటిలో ఉన్నాయని మీకు తెలుసా..? వీటిని పూర్తిగా నివారించడం కష్టమే.. కానీ కుళాయి నీరు త్రాగడం, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ ఆహారాన్ని తగ్గించడం, తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఈ ఎక్స్‌పోజర్‌ను తగ్గించవచ్చు. ఈ చిన్న మార్పులు మీ ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుతాయి. మైక్రోప్లాస్టిక్‌లు మనం తీసుకునే గాలి, నీరు, ఆహారంలోనే కాకుండా మన రక్తం, ఊపిరితిత్తులు, మెదడులో కూడా చేరుతాయని పరిశోధకులు కనుగొన్నారు. వీటిని పూర్తిగా నివారించడం అసాధ్యం అయినప్పటికీ.. తీసుకునే మైక్రోప్లాస్టిక్‌ల పరిమాణాన్ని తగ్గించడానికి కొన్ని దశలు ఉన్నాయి.వాషింగ్టన్ పోస్ట్ ప్రకారం.. బాటిల్ నీటిలో మైక్రోప్లాస్టిక్‌ల భారీ వనరులు ఉన్నాయని తేలింది. ఒక లీటరు బాటిల్ నీటిలో 240,000 చిన్న ప్లాస్టిక్ ముక్కలు ఉంటాయని తేలింది. ఇవి కనబడనంత చిన్నవి. కుళాయి నీటిలో కూడా మైక్రోప్లాస్టిక్‌లు ఉంటాయి. కానీ తక్కువ పరిమాణంలో ఉంటాయి. కుళాయి నీరు బాటిల్ నీటితో పోలిస్తే ఎక్కువ సురక్షితంగా ఉంటుంది. మంచి నీటి ఫిల్టర్ 90 శాతం వరకు మైక్రోప్లాస్టిక్‌లను తొలగించగలదు. కానీ ప్లాస్టిక్ పైపులు లేదా కంటైనర్‌లను వేడి చేయడం ద్వారా విషపూరిత రసాయనాలు విడుదల అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారాన్ని నిల్వ చేసి మైక్రోవేవ్‌లో వేడి చేస్తారు. ఇది ప్రమాదకరం. ప్లాస్టిక్ వేడి చేయడం వల్ల మిలియన్ల కొద్దీ మైక్రోప్లాస్టిక్ కణాలు ఆహారంలోకి చేరుతాయి. బదులుగా గాజు లేదా సిరామిక్‌లను ఉపయోగించడం ఉత్తమం.నైలాన్ టీ బ్యాగులు వేడి నీటిలో నానబెట్టినప్పుడు పెద్దమొత్తంలో మైక్రోప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయి. దీని వల్ల ప్రతి కప్పులో చిన్న ప్లాస్టిక్ ముక్కలు ఉంటాయి. కనుక టీ బ్యాగులకి బదులుగా లూజ్-లీఫ్ టీ వాడటం ఉత్తమం. మైక్రోప్లాస్టిక్‌లు ప్రతి చోటా ఉన్నప్పటికీ.. తాజా ఆహారం తీసుకోవడం, గాజు కంటైనర్లు వాడటం, ఫిల్టర్ చేసిన నీరు త్రాగడం వంటి మార్పులు ఎక్స్‌పోజర్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.



# పండ్లు ఈ టైంలో తిన్నారంటే ఒంట్లో విషంగా మారుతాయ్..

ఖాళీ కడుపుతో నీళ్లు, కడుపు నిండిన తర్వాత పండ్లు తినాలని పెద్దలు చెబుతుంటారు. కానీ ఇలా చేస్తే డేంజర్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, శరీర రోగనిరోధక శక్తిని పెంచడానికి పండ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పండ్లు తినడానికి ఒక పద్ధతి ఉంది. అలా కాకుండా ఎలాపడితే అలా తినేస్తే మంచికి బదులు శరీరానికి హాని కలిగించే అవకాశమే ఎక్కువగా ఉంటుంది. ఎల్లప్పుడు భోజనం తిన్న తర్వాత మాత్రమే పండ్లు తినాలని నిపుణులు అంటున్నారు. వాస్తవానికి ఇది నిజం కాదు. ఆయుర్వేదం ప్రకారం సరైన నియమాలను పాటించకుండా పండ్లు తినడం ఒంట్లో విషపూరితంగా మారవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. అలాగే వివిధ ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయి. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల అసిడిటీ సమస్యలు వస్తాయి. నారింజ, నిమ్మకాయలు, ద్రాక్ష వంటి పుల్లని పండ్లు కడుపులో ఆమ్ల స్థాయిలను పెంచుతాయి. దీనివల్ల ఆమ్లత్వ సమస్యలతో బాధపడతారు. ఆమ్లం పెరుగుదలకు పుల్లని పండ్లు కారణమవుతాయి. ఆహారంతో పాటు పండ్లు తినడం వల్ల తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. పండ్లలో ఉండే ఆమ్లం, చక్కెర తలనొప్పికి కారణమవుతాయి. సిట్రస్ పండ్లలో ఆక్టోపమైన్ ఉంటుంది. ఇది తలనొప్పికి కారణమవుతుంది. మీకు మైగ్రేన్ సమస్య ఉంటే, సిట్రస్ పండ్లు, అవకాడోలు, రాస్ప్బెర్రీస్, రేగు పండ్లు, అత్తి పండ్లు, డ్రై ఫ్రూట్స్ తినకపోవడమే మంచిది. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల శరీరంలో విష పదార్థాలు పేరుకుపోతాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత్వం, అజీర్ణం, మలబద్ధకం వంటి అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్ల ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. పండ్లలో ఉండే ఫైబర్ పోషకాల శోషణకు ఆటంకం కలిగిస్తుంది. భోజనం చేసిన వెంటనే పండ్లు తినడం వల్ల శరీరంలో పోషకాల శోషణ తగ్గుతుంది. ఫలితంగా, ఆహారంలోని పోషక విలువలు కోల్పోతాయి. ఆహారంతో పాటు లేదా కడుపు నిండా పండ్లు తినడం వల్ల కూడా జీర్ణ సమస్యలు వస్తాయి. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల జీర్ణక్రియ తగ్గుతుంది. ఇది జీర్ణవ్యవస్థపై ఒత్తిడిని కలిగిస్తుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం కష్టతరం చేస్తుంది.



# షుగర్ ఉన్నవారు రైస్‌కి బదులుగా రోటీ తింటున్నారా..?




ప్రస్తుత రోజుల్లో షుగర్ సమస్య అనేది చాలా మందిని బాధిస్తున్న సమస్యగా మారింది. ఇది ఒకసారి వచ్చాక దాన్ని కంట్రోల్ చేయడం చాలా కష్టం. అయితే మన ఆహారంలో మార్పులు చేసుకోవడం ద్వారా దీన్ని కొంత వరకు నియంత్రించుకోవచ్చు. చాలా మంది రెగ్యులర్‌గా అన్నం తినడం తగ్గించి బదులుగా రోటీలను తీసుకోవడం మొదలుపెడుతున్నారు. ఎందుకంటే రైస్ లో ఉన్న అధిక కార్బోహైడ్రేట్స్ రక్తంలో షుగర్ లెవల్స్‌ను ఒక్కసారిగా పెంచేస్తాయి. అందుకే రోటీ తినడం ద్వారా అదుపులో ఉంచవచ్చని భావిస్తున్నారు. కానీ రోటీని కూడా తగిన విధంగా తయారు చేసుకోవాలి. అలా చేయకపోతే రోటీ తిన్నా ప్రయోజనం ఉండకపోవచ్చు. చాలా మంది మార్కెట్లో దొరికే పిండి ఉపయోగించి రోటీలు తయారు చేస్తారు. కానీ కొన్ని బ్రాండెడ్ పిండుల్లోనూ కల్తీ ఉండే అవకాశం ఉంది. అందువల్ల గోధుమలతో నిత్యం స్వచ్ఛమైన పిండిని తయారు చేసుకొని రోటీలు చేయడం ఉత్తమం. నిజమైన గోధుమ పిండితో చేసిన రోటీలు రక్తంలో గ్లూకోజ్‌ను తక్కువ వేగంతో అబ్జార్బ్ చేస్తాయి. అంటే రక్తంలో షుగర్ లెవల్స్ ఒక్కసారిగా పెరగకుండా నియంత్రితంగా ఉండేలా చేస్తాయి. అంతేకాకుండా ఈ పిండిలో ఫైబర్ అధికంగా ఉండటంతో జీర్ణక్రియ బాగా మెరుగవుతుంది. కేవలం గోధుమ పిండితో కాకుండా రోటీల పోషక విలువలను మరింత పెంచేందుకు కొన్ని ప్రత్యేకమైన పదార్థాలను కలపాలి. ఉదాహరణకు బాదం పిండి, కొబ్బరి పిండి, శనగపిండి వంటి లో-కార్బ్ పిండులను గోధుమ పిండిలో మిక్స్ చేస్తే మరింత ఆరోగ్యకరంగా మారుతాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ లెవల్స్‌ను నియంత్రించడంతో పాటు ప్రోటీన్లను అందిస్తాయి. బాదం పిండిలో హెల్తీ ఫ్యాట్స్, ప్రోటీన్లు ఉంటాయి. ఇవి బ్లడ్ షుగర్ లెవల్స్‌ను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. రోటీలను మరింత ఆరోగ్యంగా మార్చేందుకు అవిసె గింజల పొడి లేదా చియా విత్తనాల పొడిని ఉపయోగించవచ్చు. ఈ విత్తనాల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ విత్తనాలను మెత్తగా పొడి చేసి తక్కువ పరిమాణంలో పిండిలో కలిపి రోటీలు తయారు చేసుకోవచ్చు. కావాలంటే ఎంతైనా ఆరోగ్యకరంగా రోటీలను తయారు చేసుకోవచ్చు. కానీ వాటిని తినే విధానం కూడా చాలా ముఖ్యం. ఎక్కువ పరిమాణంలో తినడం వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే పెద్ద రోటీల బదులుగా చిన్న సైజ్ రోటీలను తినాలి. దీనికి తోడు ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు, కూరగాయలను కూడా భోజనంలో చేర్చాలి. ఇలా చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవచ్చు. రోటీలను తినేటప్పుడు దానితో పాటు తీసుకునే కూరలు కూడా చాలా ముఖ్యం. ఎక్కువగా కూరగాయలతో తయారు చేసిన సబ్జీలు, పెసరపప్పు, శనగపప్పు వంటి ప్రోటీన్ ఫుడ్‌ను రోటీతో కలిపి తింటే మరింత ఆరోగ్యకరంగా ఉంటుంది.

# ఫ్లిప్‌కార్ట్‌లో బిగ్ సేవింగ్ డేస్ సేల్..

**ఈ మొబైల్‌లపై భారీ డిస్కౌంట్లు!**




ఈ సేల్‌లో భాగంగా స్మార్ట్‌ఫోన్లపై అద్భుతమైన ఆఫర్లను అందిస్తోంది. ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16, ఐఫోన్ 13, ఐఫోన్16ఈ, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 వంటి ప్రముఖ బ్రాండ్ స్మార్ట్ ఫోన్‌లపై అదిరిపోయే డిస్కౌంట్లను అందిస్తోంది. వినియోగదారులను మరింతగా ఆకట్టుకునేందుకు ఈ-కామర్స్ దిగ్గజాలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు రకరకాల ఆఫర్లను అందిస్తుంటాయి. ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్ ప్రారంభించింది. ఈ రోజు (మార్చి 7) నుంచి ప్రారంభమైనీ సేల్ 13వ తేదీ వరకు అందుబాటులో ఉండనుంది. ఈ సేల్‌లో భాగంగా స్మార్ట్‌ఫోన్లపై అద్భుతమైన ఆఫర్లను అందిస్తోంది. ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16, ఐఫోన్ 13, ఐఫోన్16ఈ, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 వంటి ప్రముఖ బ్రాండ్ స్మార్ట్ ఫోన్‌లపై అదిరిపోయే డిస్కౌంట్లను అందిస్తోంది. ఈ సేల్ నుండి ఫోన్ కొనడం ద్వారా చాలా డబ్బు ఆదా చేసుకోవచ్చు. ఈ సేల్‌లో ఐఫోన్ 16ను రూ.59,999కే కొనుగోలు చేయవచ్చు. అయితే ఈ ఫోన్ అసలు ధర రూ.79,900తో కంపెనీ విడుదల చేయగా, ఆఫర్‌లో భాగంగా భారీ డిస్కౌంట్‌తో పొందవచ్చు. ఈ మొబైల్ ధర రూ.68,999గా ఉంది. ఇక ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో భాగంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ద్వారా రూ.4వేలు, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.5,000 రాయితీ పొందే అవకాశం ఉంటుంది. ఇలా మొత్తం కలుపుకొని ఐఫోన్ 16 ని రూ.59,999కే పొందవచ్చు. అలానే ఐఫోన్ 16 ప్లస్‌ని రూ.69,999కి, ఐఫోన్ 16 ప్రోని రూ.1,03,900కి విక్రయిస్తోంది. ఇక ఐఫోన్ 16ఈ రూ.55,900, ఐఫోన్ 15 రూ.58,999, ఐఫోన్13 రూ.40,999 కే కొనుగోలు చేయవచ్చు. ఇక శాంసంగ్ గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌పై ఫ్లిప్‌కార్ట్ భారీ తగ్గింపుతో పొందవచ్చు. గెలాక్సీ ఎస్24 రూ.52,999, గెలాక్సీ ఎస్24 ప్లస్‌ని రూ.54,999కే కొనుగోలు చేయవచ్చు. అలాగే శాంసంగ్ గెలాక్సీ ఎస్25 రూ.73,999కే లభిస్తుంది. తాజాగా మార్కెట్లోకి తీసుకొచ్చిన శాంసంగ్ ఫోల్డబుల్ ఫోన్‌పై కూడా డిస్కౌంట్‌ను ప్రకటించింది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 లాంచ్ ధర రూ.1,64,999 కాగా సేల్‌లో రూ.1,49,999కే పొందవచ్చు. అలాగే నథింగ్ ఫోన్లలోనూ డిస్కౌంట్లు ప్రకటించింది. నథింగ్ 2ఏ రూ.19,999, నథింగ్ 2ఏ ప్లస్ రూ.25,499కి పొందవచ్చు. ఇవే కాకుండా పలు రకాల బ్రాండ్ స్మార్ట్ ఫోన్‌లపై కూడా భారీ డిస్కౌంట్‌తో అందిస్తోంది.

## జియోస్టార్‌లో 1100 మంది ఉద్యోగులకు ఎసరు

న్యూఢిల్లీ : రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన వయాకామ్ 18, వాల్ట్ డిస్నీ ఇండియా యూనిట్ల మధ్య కొత్తగా ఏర్పడిన సంయుక్త భాగస్వామ్య సంస్థ జియోస్టార్‌లో 1100 మంది ఉద్యోగులు రోడ్డున పడనున్నారని తెలుస్తోంది. నెల రోజుల కిందటే తొలగింపుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ఉద్వాసనలు ఇప్పట్లో ముగియవని.. జూన్ వరకు కొనసాగుతాయని సంబంధిత అధికారి ఒక్కరు పేర్కొన్నట్లు జాతీయ మీడియాల్లో రిపోర్టులు వస్తోన్నాయి. ప్రధానంగా డిస్ట్రిబ్యూషన్, ఫైనాన్స్, కమర్షియల్, లీగల్ విభాగాల్లో తొలగింపులు ఉంటున్నాయి. వేటు పడిన వారిలో ఎంట్రీ లెవల్ ఉద్యోగులు, సీనియర్ మేనేజర్లు, సీనియర్ డైరెక్టర్లు, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నారు. వయాకామ్ 18, డిస్నీ స్టార్ ఇండియా విలీనాన్ని దేశంలోనే అతిపెద్ద మీడియా సంస్థ సృష్టిగా ఆ పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. రెండు పెద్ద కంపెనీలు ఏకమైనప్పుడు సిబ్బందిపై వేటు ఉంటుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. ఛాంపియన్స్ ట్రోఫీ, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) వంటి వాటిల్లో పని చేస్తోన్న ఉద్యోగులపై ప్రభావం ఉండదని సమాచారం. 2025లో భారీ లాభాలను ఆర్జించాలని జియోస్టార్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలోనే సిబ్బందికి ఎసరు పెడుతోంది. ఉద్యోగం కోల్పోయిన వారికి వారి పదవీకాలాన్ని బట్టి 6 నుంచి 12 నెలల జీతంతో సహా ఇతర ప్యాకేజీలను అందించనున్నట్లు తెలుస్తోంది. బాధిత ఉద్యోగులకు ఒకటి నుంచి మూడు నెలల వరకు నోటీస్ పీరియడ్‌తో పాటు కంపెనీలో పూర్తయిన ప్రతి ఏడాదికి ఒక నెల పూర్తి వేతనం లభిస్తుంది. 2024 నవంబర్‌లో రిలయన్స్‌కు చెందిన వయాకామ్18, స్టార్ ఇండియా మధ్య జాయింట్ వెంచర్‌గా జియో స్టార్ ఏర్పడింది. ఐపిఎల్ 2025 కోసం జియోస్టార్ రికార్డు స్థాయిలో రూ.5,000 కోట్ల ప్రకటనల రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.



# గోల్డ్ లోన్ అంత ఈజీ కాదు బాసూ..



**ఇకపై ఆర్బీఐ కఠిన నిబంధనలు.!**

బంగారం అంటే కేవలం అలంకార ప్రియం మాత్రమే కాదు, ఆర్థికంగా ఆదుకునే భరోసా కూడా. సామాన్యుల నమ్మకం ఇదే. కష్టం వస్తే గోల్డ్ లోన్‌తో గట్టెక్క వచ్చు అనుకునే వాళ్లకు గడ్డు కాలం రాబోతుంది. భద్రం అని బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెడితే..బ్యాంకు సిబ్బంది చేతివాటంతో అసలుకే ఎసరు వస్తోంది. బంగారం అంటే కేవలం అలంకార ప్రియం మాత్రమే కాదు, ఆర్థికంగా ఆదుకునే భరోసా కూడా. సామాన్యుల నమ్మకం ఇదే. కష్టం వస్తే గోల్డ్ లోన్‌తో గట్టెక్క వచ్చు అనుకునే వాళ్లకు గడ్డు కాలం రాబోతుంది. భద్రం అని బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెడితే..బ్యాంకు సిబ్బంది చేతివాటంతో అసలుకే ఎసరు వస్తోంది. కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారాన్ని దారి మళ్లిస్తూ మోసాలకు పాల్పడిన బ్యాంకు సిబ్బంది వైనాలు ఇటీవల సంచలనం రేపాయి.మరోవైపు దేశవ్యాప్తంగా గోల్డ్ లోన్స్ అడ్డగోలుగా పెరుగుతోన్న క్రమంలో వీటన్నింటికీ కళ్లెం వేసేందుకు నిబంధనలను మరింత కఠినతరం చేసే దిశగా ఆర్‌బిఐ చర్యలు చేపట్టబోతుంది. ఏ బ్యాంక్‌కు వెళ్లినా..ఏ ఫైనాన్షియల్ ఆఫీస్‌కు వెళ్లినా గంటలో అరగంటలో గోల్డ్‌లోన్ ఇవ్వబడును అని తాటికాయంత అక్షరాలతో ఆకర్షణీయపై ప్రకటనలు కన్పిస్తాయి. లోన్ మంజూరు కావాలంటే అప్రయిజర్లే కింగ్ మేకర్లు. బంగారాన్ని పరీక్షించి.. తూకం వేసి ఎంత రుణం ఇవ్వాలో నిర్ణయిస్తారు. అక్కడే మోసాలకు తెరలేస్తోంది. పైకం కొద్దీ లోన్ మంజరు చేయడం..కొన్ని సార్లు గిల్టు నగలను తాకట్టు పెట్టి బ్యాంక్‌లను బురిడీ కొట్టించడం వంటి మోసాలు కొకొల్లుగా జరిగాయి. జరుగుతున్నాయి. ఇట్టాంటి వాటిని కట్టడి చేసేందుకు ఆర్‌బీఐ కొరడా ఝులిపించబోతుంది. లోన్ తీసుకునేది ఎవరు? తాకట్టు పెట్టే బంగారం వారిదేనా? అని ఆరా తీయడం సహా అందుకు సంబంధించిన ఆధారాలను విధిగా సమర్పించాలనే నిబంధన తీసుకురాబోతుంది ఆర్‌బీఐ. గోల్డ్ లోన్ జారీ చేయాలంటే తాకట్టు బంగారం తమదేనని వినియోగదారులు కంపల్సరీగా ఆధారాలు ఇవ్వాలి. ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ సహా కస్టమర్ల బ్యాంక్ గ్రౌండ్‌ను వెరీఫై చేసుకున్నాకే రుణాలు ఇవ్వాలని బ్యాంక్‌లకు ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేయబోతుందని తెలుస్తోంది. ఇక నుంచి ఇలా బంగారం తాకట్టు పెట్టగానే అలా రుణం జారీ చేయడం ఉండదు. ఎవరు? ఏ అవసరం కోసం లోన్ తీసుకుంటున్నారు? తాకట్టు పెట్టే బంగారం వారిదేనా? ఇలాంటి వివరాలన్నింటిని విధిగా తీసుకోవడం సహా ఏ పర్సస్ కోసం లోన్ తీసుకుంటున్నారో..అందుకోసమే నగదు వాడుతున్నారా?లేదా ?అని చెక్ చేసేలా విధివిధానాలు రాబోతున్నాయి. గోల్డ్ లోన్ తీసుకునే వారికి 20వేలకు మించి నగదు చేతికి ఇవ్వవద్దని , 20వేలకు మించి బ్యాంక్ అకౌంట్ ద్వారా ట్రాన్సాక్షన్ జరగాలని ఇప్పటికే నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ ..%చీదీఖీజ%లను ఆదేశించింది ఆర్‌బీఐ. గోల్డ్ లోన్ మంజూరు చేసే క్రమంలో బంగారం విలువ నిర్ధరణతో పాటు ప్రాసెసింగ్ రుసుములు, వడ్డీ విషయంలో వేర్వేరు పద్ధతులను ఆర్థిక సంస్థలు అనుసరిస్తున్నట్లు ఆర్‌బీఐ దృష్టికొచ్చింది. ఒకే పాన్‌కార్డుపై ఒకే ఏడాది అనేకమార్లు గోల్డ్ లోన్ చేయడం, డిఫాల్టర్లకు సమాచారం ఇవ్వకుండానే వారు తాకట్టు పెట్టిన బంగారాన్ని వేలం వేయడం వంటి అంశాలను ఆర్‌బీఐ తీవ్రంగా పరిగణించింది. వీటన్నింటిపై సెవన్‌మెన్ కమిటీని ఏర్పాటు చేసింది. 16 నెలల పాటు సదరు కమిటీ గోల్డ్ రుణాల్లో జరుగుతున్న అవకతవకలను క్షుణ్ణంగా పరిశీలించింది. కమిటీ నివేదిక ఆధారంగా గోల్డ్ లోన్స్‌పై స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వాలని నిర్ణయించింది ఆర్‌బీఐ.

## తల్లిదండ్రులకు బహుమతి ఇస్తే పన్ను చెల్లించాలా?

ఆదాయపు పన్నులో రకర కాల నియమాలు ఉంటాయి. ఒక వ్యక్తి తన సంపాదనపై ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే కొన్నింటిపై ట్యాక్స్ మినహాయింపు ఉంటుంది. మరి తల్లిదండ్రులకు ఏదైనా గిఫ్ట్ రూపంలో ఇస్తే ట్యాక్స్ చెల్లించాలా? భారతీయ సంస్కృతిలో బంధువులకు, స్నేహితులకు బహుమతులు ఇచ్చే సంప్రదాయం ఉంది. మీరు ఎవరి ఇంటికి వెళ్ళినా, ఖచ్చితంగా మీతో ఒక బహుమతి తీసుకెళ్తారు. పెళ్లిళ్లు, పుట్టినరోజులు కాకుండా ఇతర సందర్భాలలో బహుమతులు ఇస్తారు. కానీ ఆదాయపు పన్ను చట్టంలో కొన్ని షరతులు ఉన్నాయని మీకు తెలుసా? దీని కారణంగా పన్ను చెల్లింపుదారుడు అందుకున్న బహుమతులపై పన్ను మినహాయింపు పొందుతారు. బహుమతులపై ఆదాయపు పన్ను ఏ ఒక్క బహుమతిపైనా విధించదని, కానీ ఒక ఆర్థిక సంవత్సరంలో అందుకున్న మొత్తం బహుమతులపై విధిస్తారు. దీనికి సంబంధించి చాలా మంది మనసుల్లో అనేక రకాల ప్రశ్నలు తలెత్తుతాయి. ఉదాహరణకు.. నేను నా తల్లిదండ్రులకు బహుమతి ఇస్తే, నేను పన్ను చెల్లించాలా? భారతీయ ఆదాయపు పన్ను చట్టాల ప్రకారం.. ఒక వ్యక్తి తన తల్లిదండ్రులకు బహుమతి ఇస్తే సాధారణంగా ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, బహుమతిపై పన్ను విధించబడాలా వద్దా అని నిర్ణయించడానికి కొన్ని షరతులు, నియమాలు ఉన్నాయి. మీరు మీ తల్లిదండ్రులకు నగదు బహుమతిగా ఇస్తే, గరిష్ట పరిమితి లేదు. అది పూర్తిగా పన్ను రహితమైనది. మీరు మీ తల్లిదండ్రులకు ఏదైనా ఆస్తిని బహుమతిగా ఇస్తే అది కూడా పన్ను రహితంగా ఉంటుంది. కానీ గిఫ్ట్ డీడ్ చేయడం తప్పనిసరి. బంగారం, షేర్లు, ఆభరణాలు మొదలైన వాటికి పన్ను ఉచితం కాబట్టి మీరు వాటిని బహుమతిగా ఇవ్వవచ్చు.




## 74,000 పైకి సెన్సెక్స్

**రూ.4.54 లక్షల కోట్ల సంపద వృద్ధి**

ముంబై: భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా రెండో రోజూ లాభపడ్డాయి. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 609.86 పాయింట్లు బలపడి 74,340.09 వద్దకు చేరుకుంది. నిఫ్టీ 207.40 పాయింట్ల వృద్ధితో 22,544.70 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో మార్కెట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో జోరుగా కొనుగోళ్లు జరగడంతోపాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫల విషయంలో కాస్త మెత్తబడటం మార్కెట్ ర్యాలీకి దోహదపడ్డాయి. ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.54 లక్షల కోట్ల మేర పెరిగి రూ.397.58 లక్షల కోట్లకు చేరుకుంది. నయారా ఎనర్జీ (గతంలో ఎస్సార్ ఆయిల్) తన మైనారిటీ షేర్‌హోల్డర్ల నుంచి 2.59 కోట్ల షేర్లను ఒక్కొక్కటీ రూ.731 చొప్పున తిరిగి కొనుగోలు (బైబ్యాక్) చేయనున్నట్లు తెలిపింది. ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ అనుబంధ విభాగమైన ఐఐఎఫ్ఎల్ ఫెసిలిటీస్ సర్వీసెస..ఓపెన్ మార్కెట్లో బ్లాక్ డీల్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన అవంతి ఫీడ్స్‌లో మరో 4.4 శాతం వాటాను రూ.470 కోట్లకు దక్కించుకుంది. ఈ మంగళవారం కూడా ఐఐఎఫ్ఎల్ సర్వీసెస్ అవంతీ ఫీడ్స్‌లో 4.4 శాతం వాటాను రూ.435 కోట్లకు కొనుగోలు చేసింది. ప్రముఖ రియల్టీ కంపెనీ సత్వ గ్రూప్, అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం బ్లాక్‌స్టోన్ స్పాన్సర్లుగా ఉన్న నాలెడ్జ్ రియల్టీ ట్రస్ట్.. రీట్స్ (రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్) పబ్లిక్ ఇష్యూకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు సమర్పించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.6,200 కోట్లకు పైగా సమీకరించాలనుకుంటోంది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# రంగస్థలం జంట రిపీట్ ?



బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్సి 16 షూటింగ్ శరవేగంగా జరుగుతుండటంతో సుకుమార్ తో ప్లాన్ చేసుకున్న ఆర్సి 17 పనులు వేగవంతం చేశారు. ప్రస్తుతం క్యాస్టింగ్ మీద దృష్టి పెట్టిన టీమ్ హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలనే దానిమీద మల్లగుల్లాలు పడుతోందని సమాచారం. ఒక ఆప్షన్ గా సమంత పేరుని పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ ముగ్గురి కాంబోలో రంగస్థలం ఎంత పెద్ద బ్లాక్ బస్టరో మళ్ళీ చెప్పనక్కర్లేదు. చిట్టిబాబు, రామలక్ష్మి కెమిస్ట్రీని క్లాసు మాస్ తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేశారు. ఆ మాటకొస్తే ఈ జంటను మరిపించే మేజిక్ మరో దర్శకుడు చరణ్ కు ఇవ్వలేదు. అందుకే సామ్ అయితే ఎలా ఉంటుందనే కోణంలో సుకుమార్ సీరియస్ గా ఆలోచిస్తున్నారట. కాకపోతే సినిమాలు చేయడం తగ్గించేసిన సమంత బ్రాండ్ ప్యాన్ ఇండియా స్థాయిలో ఏ మేరకు ఉపయోగపడుతుందనేది విశ్లేషించుకోవాలి. పుష్పలో ఐటెం సాంగ్, సిటాడెల్ వెబ్ సిరీస్ ద్వారా పాపులారిటీ విషయంలో సామ్ ముందంజలోనే ఉంది కానీ ప్రస్తుతం కథల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఒకవేళ నిజంగా సుకుమార్ అడిగితే మాత్రం నో అనకపోవచ్చు. ప్రస్తుతానికీ వార్త చక్కర్లయితే కొడుతోంది కాబట్టి సుకుమార్ మనసులో ఎవరున్నారో ఆయనగా చెబితే తప్ప ఇప్పట్లో బయటికి రాదు. మరో ఆప్షన్ గా రష్మిక మందన్నని చూస్తున్నారట కానీ ఎంతమేరకు నిజమవుతుందో చెప్పలేం. ఇప్పటికైతే సుకుమార్ తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నాడు.

# బుల్లితెరపై శివన్న క్యాన్సర్ యుద్ధం

మానవాళిని పట్టి పీడిస్తున్న క్యాన్సర్ ఇప్పటిది కాదు. వైద్య రంగం ఎంతో పురోగతి సాధించినా ఇప్పటికీ ఆ జబ్బుకు శాశ్వత పరిష్కారం కనుక్కోలేకపోయారు. కాకపోతే పోరాడి సాధించి తిరిగి జీవితాన్ని నిర్మించుకున్న సెలబ్రిటీలు ఎందరో ఉన్నారు. క్రికెటర్ యువరాజ్ సింగ్, సీనియర్ హీరోయిన్లు మనిషా కొయిరాలా లీసారే సోనాలి బెంద్రే ఇలా చెప్పుకుంటూ పోతే లిస్టు పెద్దదే ఉంది. అయితే అవగాహనా లోపం, చికిత్స సరైన సమయంలో దక్కపోవడం లాంటి కారణాల వల్ల చనిపోయిన మాములు జనం లక్షల్లో ఉంటారు. ఇలాంటి వాళ్లకు ధైర్యం ఇవ్వడం కోసం శివరాజ్ కుమార్ నడుం బిగించారు. నూటా యాభై సినిమాలు పూర్తి చేసేందుకు పరుగులు పెడుతున్న శాండల్ వుడ్ స్టార్ హీరో శివరాజ్ కుమార్ గత ఏడాది క్యాన్సర్ బారిన పడిన సంగతి తెలిసిందే. చికిత్స కోసం మూడు నెలల క్రితం అమెరికా వెళ్లి దిగ్విజయంగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చారు. కీమోథెరపీ చేయించుకున్నప్పుడు కూడా జుట్టు రాలలేదని, తన మనోనిబ్బరం, ప్రజల ఆశీర్వాదాలతో కొత్త జన్మ అందుకున్నానని ఇటీవలే ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. క్యాన్సర్ మీద ఆయన చేసిన యుద్ధాన్ని డాక్యుమెంటరీగా రూపొందించి త్వరలోనే విడుదల చేస్తారట. ఎందరో సామాన్యులకు స్ఫూర్తినివ్వడం కోసం దీన్ని అందుబాటులోకి తేబోతున్నారు. ఇది మంచి నిర్ణయమే. ఆరు పదుల వయసులో చిన్న అనారోగ్యం వస్తేనే తట్టుకోవడం కష్టం. అలాంటిది క్యాన్సర్ తో పోరాడి బయటికి రావడం చిన్న విషయం కాదు. అంతే కాదు వచ్చిన వెంటనే ఎక్కువ రెస్టు తీసుకోకుండా వెంటనే షూటింగుల్లో చేరిపోతున్నారు శివరాజ్ కుమార్. రామ్ చరణ్ 16లో ఆయనో కీలక పాత్ర చేస్తున్న విషయం విదితమే.



## కియారాకు ప్రెగ్నెన్సీ.. క్రేజీ మూవీ నుంచి బయటికి



ప్రస్తుతం ఇండియాలో అత్యంత డిమాండ్ ఉన్న కథానాయికల్లో కియారా అద్వానీ ఒకరు. హిందీతో పాటు తెలుగులోనూ క్రేజీ చిత్రాల్లో నటిస్తూ ఆమె మంచి పాపులారిటీనే సంపాదించుకుంది. చివరగా రామ్ చరణ్‌తో ఆమె నటించిన 'గేమ్ చేంజర్' మూవీ సంక్రాంతికి రిలీజైన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా.. కియారా మాత్రం తన అందచందాలతో బాగానే మెప్పించింది. జూనియర్ ఎన్టీఆర్ ఒక హీరోగా నటిస్తున్న 'వార్-2'తో పాటు 'కేజీఎఫ్' హీరో యశ్ కొత్త చిత్రం 'టాక్సిక్'లోనూ ఆమె కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే.వీటితో పాటు 'డాన్-3' లాంటి మరో క్రేజీ మూవీ కూడా కియారా కమిటైంది. షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్', 'డాన్-2' చిత్రాలకు కొనసాగింపుగా రానున్న చిత్రంలో రణ్వీర్ సింగ్ హీరోగా నటించబోతున్నాడు. ఐతే ఈ ప్రాజెక్టు నుంచి కియారా తప్పుకుందన్నది తాజా సమాచారం. రెండేళ్ల కిందట తన 'షేర్షా' కోస్టార్ సిద్దార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకున్న కియారా.. ఇప్పుడు గర్భవతి అయినట్లు సోషల్ మీడియా పోస్ట్ తో కన్ఫర్మ్ చేసింది ఈ ముద్దుగుమ్మ. చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసి ఆమె విశ్రాంతికి పరిమితం కానుంది. 'డాన్-2' ఈ ఏడాది ద్వితీయార్ధంలో సెట్స్ మీదికి వెళ్లనుంది. అప్పటికి కియారా నిండు గర్భిణిగా ఉంటుంది. అందుకే ఆ సినిమా నుంచి పరస్పర అంగీకారంతో ఆమె బయటికి వచ్చేసింది. ప్రెగ్నెంట్ కావడంతో ఇంకో రెండు మూడేళ్ల పాటు కియారా సినిమాల్లో నటించే అవకాశం లేదు. 'డాన్-3' అనౌన్స్ చేసినప్పటి నుంచే మంచి హైప్ తెచ్చుకుంది. అమితాబ్ బచ్చన్ బ్లాక్ బస్టర్ 'డాన్'కు రీమేక్‌గా 2006లో వచ్చిన 'డాన్' బ్లాక్ బస్టర్ అయింది.

## స్టేజ్ మీద హీరోయిన్ అసహనం




ఈ నెలలో రిలీజవుతున్న క్రేజీ చిత్రాల్లో 'దిల్ రుబా' ఒకటి. 'క' లాంటి సూపర్ హిట్ తర్వాత కిరణ్ నటించిన చిత్రం కావడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. మార్చి 14న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఈ రోజే ట్రైలర్ లాంచ్ చేసింది చిత్ర బృందం. దానికి మంచి స్పందనే వస్తోంది. 'అర్జున్ రెడ్డి'ని పోలిన క్యారెక్టరైజేషన్‌తో కిరణ్ ఆకట్టుకున్నాడు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ కూడా మెప్పించింది. ఐతే ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో రుక్సర్ స్టేజ్ మీద మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఈవెంట్లో కొందరు తనను అభ్యంతరకర రీతిలో ఫొటోలు తీయడం ఆమెకు నచ్చలేదు. ఈ విషయం మీద కొంచెం అసహనంతోనే మాట్లాడింది రుక్సర్. తాను అన్ కంఫర్టబుల్‌గా ఉన్నానని చెప్పినా వినకుండా కొందరు ఫొటోలు తీసినట్లు రుక్సర్ వెల్లడించింది. స్టేజ్ మీద టీంతో కలిసి ఫొటోలకు ఫోజులు ఇచ్చినా సరే.. కొందరు మాత్రం అభ్యంతరకర యాంగిల్స్‌లో ఫొటోలు తీశారని రుక్సర్ తెలిపింది. ఇది గమనించి తాను వారించానని.. చాలా మంచిగానే వాళ్లకు ఫొటోలు తీయొద్దని చెప్పానని.. అయినా ఆగకుండా ఫొటోలు తీశానని రుక్సర్ తెలిపింది. 'దిల్ రుబా'లో ప్రేమ గురించి ఎంతో బాగా చెప్పిన సినిమా అని.. తాను కూడా అందరితో ప్రేమగానే మాట్లాడతానని.. అయినా సరే వద్దని వారించినా వినకుండా ఫొటోలు తీయడం ఏంటని రుక్సర్ ఆవేదన వ్యక్తం చేసింది.

## నితిన్ సినిమా అప్‌డేట్..



టాలీవుడ్లో చాన్నాళ్ల నుంచి చర్చల్లో ఉన్న సినిమా.. యల్లమ్మ. 'బలగం' సినిమాతో దర్శకుడిగా అరంగేట్రంలోనే సెన్సేషన్ క్రియేట్ చేసిన కమెడియన్ వేణు రూపొందించనున్న రెండో చిత్రమిది. 'బలగం' రిలీజైన కొన్ని నెలలకే ఈ సినిమా తెరపైకి వచ్చింది. నాని హీరోగా ఈ సినిమా తీయడానికి వేణు రంగం సిద్ధం చేసుకున్నాడు. నిర్మాత దిల్ రాజు సైతం ఈ సినిమాను కన్ఫమ్ చేశాడు. కానీ మధ్యలో ఏమైందో ఏమో.. ఈ సినిమా ముందుకు కదల్లేదు. నాని స్క్రిప్టు విషయంలో సంతృప్తి చెందకపోవడమే కారణమని భావించారు. అంతటితో సినిమా అటకెక్కేస్తుందని అనుకున్నారు. కానీ తర్వాత నితిన్ పేరు తెరపైకి వచ్చింది. దిల్ రాజు బేనర్లోనే ఈ యంగ్ హీరోతో సినిమా చేయడానికి రెడీ అయ్యాడు వేణు. ఎట్టకేలకు ఆ సినిమా పట్టాలెక్కబోతోంది. మరి కొన్ని రోజుల్లోనే చిత్రీకరణ ఆరంభం కానుంది. ఈ నేపథ్యంలో 'యల్లమ్మ' మూవీ గురించి ఓ ఆసక్తికర అప్‌డేట్ బయటికి వచ్చింది. బాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లు అజయ్-అతుల్ ఈ చిత్రానికి సంగీతం అందించబోతున్నారట. ఆ స్థాయి సంగీత దర్శకులు.. వేణు డైరెక్ట్ చేయబోయే సినిమాకు పని చేయడం అంటే చాలా పెద్ద విశేషమే. ఈ అప్‌డేట్ బయటికి రాగానే స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ ఎగ్జైట్మెంట్‌తో ఒక పోస్ట్ పెట్టాడు. దర్శకుడిగా హరీష్ తొలి చిత్రం 'షాక్'కు అజయ్-అతుల్ పని చేశారు. డిజాస్టర్ అయిన ఆ సినిమాలో 'మధురం మధురం' పాట పెద్ద హిట్ అయింది. ఆ పాటను కంపోజ్ చేసింది ఈ సంగీత దర్శక ద్వయమే. ఈ విషయం గుర్తు చేసుకుంటూ నోస్టాల్జిక్‌గా ఫీలయ్యాడు హరీష్.

# శ్రీకాంత్ ఎలా ఒప్పుకున్నాడు?

టాలీవుడ్ సీనియర్ హీరోల్లో చాలామంది తమ కొడుకులను హీరోలను చేసిన వాళ్లే. శ్రీకాంత్ సైతం అందుకు మినహాయింపు కాదు. ఆయన తనయుడు రోషన్ టీనేజీలో ఉండగానే 'నిర్మలా కాన్వెంట్' చిత్రంతో వెండితెరకు పరిచయం అయ్యాడు. కానీ ఆ చిత్రం నిరాశపరిచింది. కొంచెం గ్యాప్ ఇచ్చి 'పెళ్ళిసంద-డి' చిత్రంతో పూర్తి స్థాయి హీరోగా రీలాంచ్ చేస్తే.. ఆ సినిమా బ్యాడ్ టాక్ తెచ్చుకున్నా సరే బాగానే ఆడింది. రోషన్‌కూ మంచి పేరొచ్చింది. ఐతే ఆ మూవీ హిట్ అయినా సరే.. తర్వాతి చిత్రానికి రోషన్ చాలా టైం తీసుకున్నాడు. అతను హీరోగా ప్రస్తుతం 'ఛాంపియన్స్' అనే సినిమా తెరకెక్కుతోంది. వైజయంతీ మూవీస్ లాంటి పెద్ద నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తోంది. రోషన్ హీరోగా ఇంకో రెండు సినిమాలు కూడా ప్లానింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇంత వరకు బాగానే ఉంది కానీ.. ఇప్పుడు రోషన్ కొత్త సినిమా గురించి వినిపిస్తున్న కబురే చాలామందికి రుచించడం లేదు. తమిళ సీనియర్ డైరెక్టర్ లింగుస్వామి.. రోషన్ హీరోగా ఓ సినిమా చేయాలని చూస్తున్నారట. లింగుస్వామి ఒకప్పుడు పెద్ద పెద్ద హిట్లే ఇచ్చాడు కానీ.. గత దశాబ్ద కాలంలో ఆయన చిత్రాలన్నీ డిజాస్టర్లే. సికందర్, పందెంకోడి-2, ది వారియర్.. ఇలా ఆయన ఏ సినిమాను ముట్టుకున్నా మసి అన్నట్లే ఉంది. అస్సలు ఫాంలో లేడని తెలిసి కూడా రామ్ ఆయనతో 'ది వారియర్' చేశాడు. ఫలితంతో పెద్ద డిజాస్టర్ ఖాతాలో వేసుకోవాల్సి వచ్చింది. రామ్ అలా చేతులు కాల్చుకోవడం చూశాక కూడా శ్రీకాంత్ తన కొడుకుని లింగుస్వామికి అప్పగించడానికి ఒప్పుకుంటున్నాడా అన్నది ప్రశ్నార్థకం. లింగుస్వామిని నమ్మి సినిమాలు చేయడానికి తమిళ హీరోలే రెడీగా లేరు.